సీఎం చంద్రబాబు పర్యటనలో మార్పులు

31న పెనుగొండ ఖరారు..1న తణుకు రద్దు



భీమవరం, జనవరి 27(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పర్యటనలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన తణుకు మండలం తేతలిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, పీఎం ఆవాస యోజన 2.0లో పేదలకు ఇళ్లు అందించే కార్యక్రమాలు రద్దయ్యాయి. అనివార్య కారణాల వల్ల పర్యటన వాయిదా పడిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. ఈ పర్యటన కోసం మూడు రోజుల నుంచి జిల్లా అధికారాలు, ప్రజా ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈలోగా అంటే ఈ నెల 31న పెనుగొండ వాసవీ మాతను దర్శించుకునేందుకు చంద్రబాబు వస్తున్నారు. ముందుగానే ఈ పర్యటన ఖరారైనట్టు సమాచారం. కేవలం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి పయనమవుతారు. ఎటువంటి సభలు, సమీక్షలు ఉండవు. వరుసగా రెండు రోజులు జిల్లాకు రావడం కుదరదన్న ఉద్దేశంతో తణుకు పర్యటన వాయిదా పడింది. మరో కార్యక్రమానికి ఇక్కడకు రావాలని నిర్ణయించారు.

వేల్పుచర్లలో టీచర్ సస్పెన్షన్

ముసునూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి):వేల్పుచర్ల జడ్పీ పాఠశాల లెక్కలు టీచర్ పి.సుశీలను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. కొన్ని నెలలుగా ఆమె విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఇటీవల పాఠశాల వద్ద ఆందోళన చేసి డీఈవో వెంకటలక్ష్మమ్మకు ఫిర్యాదు చేశారు. ఆమె ఆదేశాల మేరకు నూజివీడు డీవైఈవో సేవ్య సమగ్ర విచారణ చేసి నివేదిక అందజేయగా సుశీలను సస్పెండ్ చేస్తూ డీఈవో ఉత్తర్వులను జారీ చేశారు.

మార్పు కోసం..

ప్రజలకు.. ప్రభుత్వానికి మధ్య వారధిగా ఆంధ్రజ్యోతి

అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి నేరుగా సమస్యల ప్రస్తావన

నేడు నూజివీడు, తాడేపల్లిగూడెంల్లో సదస్సులు

తెలుగు ప్రజల గుండె చప్పుడు ఆంధ్రజ్యోతి. నిత్యం వినూత్న కథనాలతో.. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ బాధితుల పక్షాన అండగా నిలుస్తోంది. తాజాగా 'ఆంధ్రజ్యోతి అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏలూరు జిల్లా నూజివీడులో జంక్షన్ రోడ్‌లోని సంగం కాంప్లెక్స్‌లోని మినీ ఫంక్షన్ హాలులోను, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం గణేశ్ నగర్‌లోని సుబ్రహ్మణ్యస్వామి గుడి వద్ద సదస్సులను ఏర్పాటు చేశాం. ఆయా ప్రాంతాల్లోని వీధి దీపాలు, పార్కు, డ్రెయిన్ల సమస్యలపై ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ప్రజలను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం.

నూజివీడులో సదస్సు




- సమస్యలు : నూజివీడు పట్టణంలోని మురుగునీటి కాలువలు పూడుకుపోయాయి. వీటిని పూడిక తీయించి తదుపరి చర్యలు తీసుకోవాలి.
- సమయం : జనవరి 28వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి..
- వేదిక : జంక్షన్ రోడ్‌లోని సంగం కాంప్లెక్స్‌లోని మినీ ఫంక్షన్ హాలు
- ముఖ్య అతిథులు : మునిసిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఫ్లోర్ లీడర్ దుర్గాప్రసాద్, కౌన్సిలర్ పగడాల సత్యనారాయణ

అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా..

ఆంధ్రజ్యోతి

తాడేపల్లిగూడెంలో సదస్సు



- సమస్యలు : ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఏపీ నిట్ వరకు వీధి దీపాలను ఏర్పాటు చేయాలి. సమీపంలోని అధ్వానంగా వున్న పార్కును సుందరీకరించాలి.
- సమయం : జనవరి 28వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి..
- వేదిక : సుబ్రహ్మణ్యస్వామి గుడి వద్ద, గణేశ్ నగర్, తాడేపల్లిగూడెం.
- ముఖ్య అతిథులు : ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ ఏసుదాసు, ఎంఈ వై.వెంకటరమణ తదితరులు.

నూజివీడు డ్రెయిన్ల అభివృద్ధికి కోటి

- ప్రకటించిన మంత్రి పార్థసారథి.. నేటి నుంచి పనులు.. 'అక్షరం అండగా'కు స్పందన



నూజివీడు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): నూజివీడు పట్టణంలో డ్రెయిన్ల అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేయించనున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటించారు. 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' ఆంధ్రజ్యోతిలో సోమవారం పట్టణంలోని డ్రెయిన్ల సమస్యపై కథనం ప్రచురితమైంది. దీనిపై మంగళవారం ప్రజా సదస్సు నిర్వహించనున్నాం. దీనికి అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ క్రమంలో మంత్రి పార్థసారథి సోమవారం సాయంత్రం పట్టణంలో డ్రెయిన్ల పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన చోట్ల కల్వర్టుల నిర్మాణంతోపాటు డ్రెయిన్లలో సిల్ట్ తొలగింపు, అభివృద్ధి కార్యక్రమాలకు కోటి రూపాయలు మంజూరు చేయించనున్నట్లు ప్రకటించారు. ఈ పనులు మంగళవారం నుంచే ప్రారంభించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంత్రి స్పందనపై నూజివీడు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సోలార్.. వెలుగులు!



పల్లె, పట్టణం తేడా లేకుండా సోలార్ వైపు అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే విద్యుత్ చార్జీల మోత తట్టుకోలేకపోతున్న వారంతా ఈ వైపు తొంగి చూస్తున్నారు. ప్రత్యేకించి పెరిగిన నైపుణ్యత, అందుబాటులో సోలార్ పలకలు కలబోసి ఆ వైపే లక్ష్యాలు. జిల్లాలో ఇప్పటి వరకు 537 మందికి పైగా తమ ఇంటి పైభాగాన సౌర పలకల ఏర్పాటుకు అంగీకరించారు. దీనికి తోడు ద్వారకాతిరుమలలో పైలెట్ ప్రాజెక్టుతో పాటు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు వైపు ప్రతిపాదనలు కదిలాయి.

- ద్వారకా తిరుమలలో సోలార్ పార్కుకు ప్రతిపాదన
- ఇంకోవైపు 471 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌కు సన్నద్ధత
- ఈ దిశగా యంత్రాంగం అడుగులు
- సూర్యఘర్ కింద ఇప్పటికే 537 గృహాలకు సౌర విద్యుత్
- జిల్లాలో మరింత విస్తరణకు చర్యలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

ప్రతీనెలా కుటుంబ బడ్జెట్‌లో విద్యుత్ బిల్లు సమాంతరమైంది. బిల్లు తగ్గించుకుందామనుకున్నా సామాన్యుల నుంచి మధ్య తరగతి వరకు పెరిగిన చార్జీలు, సర్ చార్జీలు, సర్దుబాటు పేరిట ఎప్పటికప్పుడు బిల్లు తడిసె మోపెడవుతూనే వస్తోంది. సరాసరిన రెండు గదుల నివాసంలో బిల్లు రూ.330 నుంచి రూ.410 వరకు వస్తుంది. వేసవి వచ్చిందంటే ఇది కాస్తా ఐదు నెలల పాటు రెట్టింపవుతుంది. మిగతావన్నీ తగ్గించుకుని విద్యుత్ బిల్లు కట్టడానికే పరుగులు పెట్టాల్సి వస్తోంది. ఇలాంటి తరుణంలో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలని అటు రాష్ట్రం, ఇటు కేంద్రం భావిస్తున్నాయి. కేంద్రం ఇప్పటికే సూర్యఘర్ పేరిట సరికొత్త పథకాన్ని ప్రజల ముందుంచింది. దీనికి తోడు వాణిజ్య బ్యాంకులకు సోలార్ వాడే లబ్ధిదారులకు తగినంత రుణ సౌకర్యం కల్పించాల్సిందిగా మార్గనిర్దేశం చేసింది. ద్వారకాతిరుమలలో పైలట్ ప్రాజెక్టుగా సోలార్ పార్కును ఏర్పాటు చేయబోతున్నారు. దాదాపు 750 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన పార్కును దశల వారీగా తీర్చిదిద్దడమే కాకుండా సమీపాన ఉన్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అవగాహన కలిగించి వారి ఇళ్ల పై కప్పులపై సోలార్ ఫలకాలు అమర్చి సౌర విద్యుత్‌ను వినియోగించేలా చూడాలని అధికారులు భావిస్తున్నారు. భూమి అందుబాటులో ఉండడం, మధ్యతరహా కుటుంబాలు ద్వారకా తిరుమల చుట్టూ ఉండడంతో ఆ మేరకు పైలట్ ప్రాజెక్టును సంసిద్ధం చేశారు. ఈ మేరకు ఇప్పటికే ఒకవైపు ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులు ఈ పైలట్ ప్రాజెక్టు సంసిద్ధం చేసే దిశగా తుది ప్రయత్నాల్లో ఉన్నారు. జిల్లా స్థాయిలో ఈ ప్రాజెక్ట్ సోలార్‌కు కొత్త సొబగులు అద్దే అవకాశం ఉంది.

వ్యవసాయ అవసరాలకు..

ఇప్పటివరకు కేవలం గృహ అవసరాల నిమిత్తమే ద్వారకా తిరుమలలో సోలార్ పార్కుకు ప్రతిపాదించారు. కాని దీంతోపాటే వ్యవసాయ అవసరాలకు సైతం సోలార్ పవర్‌ను ఎందుకు వినియోగించుకోరాదనే ప్రశ్న ఉత్పన్నమైనప్పుడు దానికి కూడా సై అన్నారు. జిల్లా యంత్రాంగం ఒకవైపు పైలట్ ప్రాజెక్టును సమీక్షిస్తూనే సమాంతరంగా సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం దిశగానే అడుగులు వేసింది. గృహ అవసరాలకు 750 కిలోవాట్ల సామర్థ్యంతోనే ఓ పార్కును ఏర్పాటు చేస్తుండగా, వ్యవసాయ అవసరాలకు దాదాపు 105 మెగావాట్ల సామర్థ్యంతో ప్లాంట్ నెలకొల్పాలని భావిస్తున్నారు. దీనికి అవసరమైన సుమారు 471 ఎకరాలను సిద్ధం చేసేందుకు కసరత్తు మొదలైంది. మెట్టలో వ్యవసాయ విద్యుత్ వినియోగం ఇప్పటికే గణనీయంగా ఉంది. ఉమ్మడి పశ్చిమలోనే ఏటా దాదాపు రూ.160 కోట్లు విద్యుత్ సబ్సిడీగా ప్రభుత్వం భరిస్తోంది. అదే సోలార్ విద్యుత్ అందుబాటులోకి వస్తే దీనిని విద్యుత్ పంపు సెట్ల వినియోగానికి చౌకగా లభిస్తుందని భావిస్తున్నారు. గృహ అవసరాల నిమిత్తం సోలార్ వినియోగంలో చైతన్యపరుస్తున్నట్టే వ్యవసాయ విద్యుత్ వినియోగంలోను అదే విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు.

గృహ వినియోగదారుల్లో చైతన్యం

సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవడం ద్వారా నెలవారీ బిల్లులను ఎలా మదింపు చేసుకోవచ్చో వినియోగదారుల్లో కొంత చైతన్యం క్రమేపీ విస్తరిస్తోంది. కేంద్రం ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్‌ను ఉపయోగించుకునేలా ఇప్పటికే ఆకర్షణ విధానాలను అవలంభిస్తున్నారు. సూర్యఘర్ కింద ఎవరైతే సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోదలచుకున్నారో వారందరికీ బ్యాంకులు రుణ సదుపాయం కల్పిస్తున్నాయి. గత మూడు నెలల్లో 537 గృహ వినియోగదారులు ఈ దిశగా ముందుకు కదిలారు. వారి గృహాల పైభాగంలో సౌర ఫలకలను అమర్చడం ద్వారా మిగతా వారు ఆ దిశగా కదిలేలా సన్నద్ధత చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో సోలార్ రానున్న రోజుల్లో వినియోగం మరింత స్థాయికి చేరే అవకాశం లేకపోలేదు.



చాట్రాయి వద్ద అసంపూర్తిగా చింతలపూడి ఫేజ్-2 కాల్వ

'చింతలపూడి'కి.. మోక్షమెప్పుడో!

- చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులపై సందిగ్ధం
- అడ్డంకిగా ఉన్న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు
- వైసీపీ సర్కార్ నిర్వాకంతో పనుల్లో తీవ్ర జాప్యం
- కూటమి ప్రభుత్వంపైనే రైతుల ఆశలు

చాట్రాయి, జనవరి 27(ఆంధ్రజ్యోతి):ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలలో ఐదు లక్షల ఎకరాల మెట్ట భూములను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేయడంతోపాటు కొన్ని వందల గ్రామాలకు తాగునీటి సమస్యను తీర్చే చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పునః ప్రారంభమవుతాయా? లేదా అన్న సంశయంలో ఆయకట్టు రైతులు ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్ల పాటు తట్ట మట్టి వేయకుండా పథకాన్ని భ్రష్టు పట్టించింది. నూజివీడు కూటమి ఎమ్మెల్యే, గృహ నిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి ఎన్నికల సమయంలో తనను గెలిపిస్తే ఈ పథకాన్ని పూర్తి చేస్తానని, పూర్తి చేయలేకపోతే మళ్లీ ఓట్లు అడగడానికి రానంటూ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈ పథకం పూర్తవుతుందన్న కొండంత నమ్మకంతో ప్రజలు ఉన్నారు. జగన్ ప్రభుత్వం తప్పిదాల వల్ల కూటమి ప్రభుత్వం పథకంపై ముందుకెళ్లలేకపోతుంది. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పర్యావరణ అనుమతులు లేకుండా చేస్తున్నారని 2018లో ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వట్టి వసంతకుమార్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన ట్రిబ్యునల్ 2022లో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.73 కోట్లు జరిమానా విధించింది. దీనిపై అప్పటి జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. విచారణ జరిపిన సుప్రీంకోర్టు మూడు నెలలు గడువు ఇచ్చి జరిమానా చెల్లించడం గాని పర్యావరణ అనుమతులు తీసుకోవడం గానీ చేయాలని ఆదేశించింది. దీనిని వైసీపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టు వర్క్ స్టాప్ ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. గత టీడీపీ ప్రభుత్వం ఈ పథకానికి రూ.4,909 కోట్లతో (1,2 ఫేజ్‌లు) పనులు చేపట్టింది. ఫేజ్-1కి 2008లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేశారు. ఫేజ్-2కి 2017 సెప్టెంబరు 17న ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట సమీపంలోని మొద్దులపర్వ వద్ద అప్పటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రెండు ఫేజ్‌లు కలిపి 50 శాతం పైగా పనులు పూర్తయిన సమయంలో వైసీపీ అధికారంలోకి రావడంతో పథకానికి దుర్దశ పట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదు ప్రాధాన్యత ప్రాజెక్టులలో చింతలపూడిని చేర్చారు. అయితే పనులు పునః ప్రారంభం ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితి. ఫేజ్-1 పరిధిలో నిర్వాసిత రైతులు ఎక్కువ నష్ట పరిహారం కోసం కోర్టులో వేసిన 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఫేజ్-1లో నిర్వాసిత రైతులకు సుమారు రూ .100 కోట్లు, ఫేజ్-2లో సుమారు రూ.25 కోట్లు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సుప్రీంకోర్టులో, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.



చీపురుగూడెం వద్ద తమ్మిలేరుపై నిర్మించిన అసంపూర్తి ఆక్విడెక్ట్

క్లియరెన్స్ కోసం కృషి..

చింతలపూడి ఎత్తిపోతల పథకానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి, సుప్రీంకోర్టు నుంచి క్లియరెన్స్ తీసుకోవడానికి అవసరమైన కృషి చేస్తున్నాం. వీలైనంత త్వరగా పనులు పునఃప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

- శ్రీరామకృష్ణ, ఎత్తిపోతల పథకం ఎస్ఈ

పనులు పునః ప్రారంభించాలి



చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పునః ప్రారంభానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వైసీపీ ప్రభుత్వం తీరు వల్ల తీవ్ర నష్టం జరిగింది. కూటమి ప్రభుత్వం పథకాన్ని పూర్తి చేస్తుందన్న నమ్మకంతో రైతులు, ప్రజలు ఉన్నారు. గోదావరి జలాలు అంది పంటలు పండితే ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుంది.

- బొట్టు వరలక్ష్మి, ఆయకట్టు మహిళా రైతు, చీపురుగూడెం

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

ఏలూరు క్రైం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరగాళ్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్, సీబీఐ అధికారులమని ఫోన్లు చేసి మీపై కేసులు ఉన్నాయని బెదిరించి డిజిటల్ అరెస్టు అంటూ భయపెట్టి సొమ్ములను వారి అకౌంట్‌లో వేయించుకుంటున్నారని ఇలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు అన్నారు. ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాల మేరకు ఏలూరులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. 39 ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఏఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. సైబర్ నేరగాళ్ల వల్ల ఎవరైనా మోసపోతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

పోలీసులమంటూ రూ.20 లక్షలు కొట్టేశారు

ఏలూరు క్రైం, జనవరి 27(ఆంధ్రజ్యోతి):ఒక రిటైర్డ్ ఉద్యోగికి తాము బెంగుళూరుకు చెందిన పోలీసు అధికారులమని, మీపై కేసు నమోదు చేశామని, డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, కేసు నుంచి తప్పించాలంటే రూ.20 లక్షలు తాము చెప్పిన అకౌంట్లో వేయాలని భయభ్రాంతులకు గురి చేసి రూ.20 లక్షలు సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. ఆపై తాను మోసపోయానని బాధితుడు ఏలూరు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జీరో ఎఫ్ఐఆర్ కింద చీటింగ్ కేసు నమోదు చేశారు. వట్లూరులో నివాసం ఉంటున్న నత్తా రంగారావు (67) భూగర్భ గనులు, ఖనిజాల శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ఆయన రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ విశాఖలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ అకౌంట్‌లో పడుతున్నాయి. ఈనెల 21న బెంగుళూరు నుంచి అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి తాము బెంగుళూరు పోలీసు అధికారులమని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసగించిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తే అతని వెనుక మీరే ఉన్నారని తేలిందని, మీపై సుప్రీంకోర్టు అరెస్టు వారెంట్లు జారీ చేసిందని, డిజిటల్ అరెస్టు చేస్తున్నామని బెదిరించాడు. ఈ కేసు నుంచి తప్పించాలంటే తాము చెప్పిన అకౌంట్‌కు రూ.20 లక్షలు వేయాలని చెప్పడంతో భయభ్రాంతులకు గురైన రంగారావు వెంటనే విశాఖ వెళ్ళి తన అకౌంట్‌లో సొమ్ములను డ్రా చేసి వారు చెప్పిన అకౌంట్‌కు చెల్లించారు. ఆ తర్వాత ఆ ఫోన్‌లకు ఫోన్ చేయగా అవి స్విచ్‌ఆఫ్ రావడంతో మోసపోయినట్టు బాధితుడు త్రీటౌన్ పోలీసులకు ఈనెల 26వ తేదీ రాత్రి ఫిర్యాదు చేశారు. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి విశాఖకు కేసును బదిలీ చేస్తున్నారు.

అర్జీలను సత్వరం పరిష్కరించాలి : కలెక్టర్

ఏలూరు రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా స్వీకరించిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని, కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజల నుంచి మొత్తం 232 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీలో పొందుపరిచిన అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. జేసీ ధాత్రిరెడ్డి, డీఆర్వో విశ్వేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయ్‌రాజు, ఆర్డీవో అచ్యుత అంబరీష్ తదితరులు అర్జీలు స్వీకరించారు.

వృద్ధురాలి గోడు వింటున్న కలెక్టర్ వెట్రిసెల్వి





పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఇళ్లు, పొలాలు కోల్పోయి పునరావా సాలకు వెళ్లిన వారు అక్కడ అష్టకష్టాలు పడుతున్నారు. సరైన రోడ్లు లేవు.. డ్రెయినేజీ వ్యవస్థ లేదు.. ఫస్ట్ పేజ్‌లో పునరావాసాలకు తరలించిన 8 గ్రామాలు, సెకండ్ ఫేజ్‌లో తరలించిన 19 గ్రామాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. అధికారుల అలసత్వం వలన పునరావాస గ్రామాలలో సమస్యలు తిష్ఠ వేశాయి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నామ మాత్రపు పరిహారాలతో ముంపు గ్రామాల ప్రజలను హడావుడిగా పునరావాసాలకు తరలించారు.



చేగొండిపల్లి గ్రామం

పునరావాసంలో సమస్యల తిష్ఠ

పోలవరం ప్రాజెక్టు పునరావాస కాలనీల్లో అవస్థలు

మౌలిక సదుపాయాలు లేనే లేవు

దహన సంస్కారాలకు కొవ్వూరు వెళ్లాలి !

డ్రెయినేజీ, రోడ్లు లేక ఇబ్బందులు

అదనపు పరిహారం కోసం ఎదురుచూపు

18 ఏళ్ల నిండిన వారికి ప్యాకేజీ ఏదీ ?

ఏలూరు జనవరి 27 (ఆంధ్రజ్యోతి)

2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ముంపు గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయి పరిహారాలందించి పస్ట్ ఫేజ్‌లో ప్రాజెక్టు నిర్మాణానికి ప్రధానంగా అవసరమయ్యే రామయ్యపేట, మామిడిగొంది, దేవరగొంది, చేగొండ పల్లి, పైడిపాక, తోటగొంది, రామన్నపాలెం, శింగన్నపల్లి గ్రామాలను పునరావాసాలకు తరలించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నిర్వాసితులకు చుక్కలు చూపించింది. ప్రాజెక్టు ఎగువన ఉన్న 19 గ్రామాలను బ్యాక్ వాటర్ భయం సృష్టించి పరిహారాలు పూర్తిస్థాయిలో అందక పోయినా పునరావాస కాలనీలకు తరలి వచ్చేలా చేశారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ ప్రకటించిన అదనపు పరిహారాల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ ముంపు గ్రామాల గిరిజన ప్రజలు తిరిగారు. ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల ముంపు గ్రామాల లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా పరిహారాలు చెల్లించింది. నిర్వాసితుల బ్యాంకు ఖాతాలకు పరిహారాలు నేరుగా వేయడంతో తమలో ఆశలు చిగురించాయని ఈ ప్రభుత్వమైనా స్పందించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

శ్మశానం సమస్య

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి తొలుత ప్రధానంగా అవసరమైన గ్రామం ఇదే. ప్రాజెక్టు నిర్మాణం జరిగింది కూడా ఈ గ్రామంలోనే. 2016 మే 16న రామయ్యపేట గ్రామస్థులను పునరావాసాలకు తరలించారు. ఇది గిరిజనేతర వ్యవసాయ క్షేత్ర గ్రామం. ఈ గ్రామంలో 580 ఎకరాల పచ్చని పంటపొలాల సాగు భూములను సేకరించారు. భూమికి భూమి ఇవ్వలేదు, ఎకరాకి 1.85 లక్షల పరిహారం మాత్రమే ఇచ్చి సరిపెట్టారు. పది సంవత్సరాలు కావస్తున్నా జగన్ ప్రకటించిన అదనపు పరిహారం కోసం అక్కడి పునరావాస గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ గ్రామాల రైతులకు భూములకు భూమి ఇవ్వకపోవడం వలన వ్యవసాయమే ఆధారంగా ఉన్న ప్రజలు ఇతర గ్రామాలకు ఉపాధి కోసం వ్యవసాయ పనులకు వలస పోవలసిన పరిస్థితులు ఎదురయ్యాయి. దీనికి తోడు ఆ గ్రామానికి శ్మశాన భూములు కేటాయించకపోవడం వలన గ్రామస్థులెవరయినా చనిపోతే మృత దేహాలను 37 కిలోమీటర్ల దూరంలో ఉన్న తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు లేదా 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న వేగేశ్వరపురం గ్రామాలకు తరలించవలసిన పరిస్థితులు నెలకొన్నాయి.



పైడిపాక పునరావాస కాలనీకి వెళ్లే దారి ఇలా..



దేవరగొందిలో ఆటోలో మృతదేహం తీసుకు వెళుతున్న దృశ్యం (ఫైల్)

ఇళ్లు కట్టకుండానే తరలించారు..

ఫస్ట్ ఫేజ్‌లో తరలించిన మరో గ్రామం తోటగొంది. ఈ 2015 జూన్ 12న ఇళ్ల నిర్మాణం పూర్తి కాకుండానే తరలించారు. పరిహారాల సొమ్ములతో వారే నిర్మించుకున్నారు. ఈ గ్రామం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన జంటగుహలు, ఎగ్జిట్ ఛానల్ హెడ్ రెగ్యులేటర్, రిజర్వాయర్ నిర్మించిన ప్రాంతంలో ఉండేది. ఆ గ్రామంలో ఉన్న 69 కుటుంబాలను పోలవరం మండలం వింజరం పంచాయతీ శివారుకి తరలించారు. దీని కోసం 69.17 ఎకరాల సాగు భూమిని సేకరించారు. వారికి వ్యక్తిగత పరిహారం 20 వేలు, లక్ష రూపాయలు ప్యాకేజీ తప్ప ఏమీ ఇవ్వలేదు. 18 సంవత్సరాల వారికి స్థలాలు ఇచ్చారే గానీ నిర్మాణాలు చేయలేదు. డ్రైనేజీ వ్యవస్థలు లేవు. 11 సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది.

యువతకు పరిహారం ఏదీ

కుడి కాలువల నిర్మాణంలో భాగంగా ఫస్ట్ పేజ్‌లో తరలించిన 8 గ్రామాల్లో రామన్నపాలెం ఒకటి. పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ నిర్మాణం కోసం పునరావాసాలకు ఈ గ్రామాన్ని 2015 జూలై 29న తరలించారు. 42 నివాసాలు 20 కుటుంబాలకు 3.15 లక్షల పరిహారం మాత్రమే అందించారు. ఈ గ్రామంలో 20 మందికి పైగా 18 సంవత్సరాల యువతకు పరిహారాలు ఇవ్వలేదు. ఏ ఒక్క ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం చేయలేదు.. అవసరాలకు పొదలను తుప్పలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. జగన్ పాదయాత్రలో ప్రకటించిన పది లక్షల పరిహారం కోసం అధికారులను అడిగితే మీ గ్రామం మా సిస్టంలోనే లేదని చెబుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రహదారులు లేక అవస్థలు

ప్రాజెక్టు నిర్మాణం కోసం తొలుత తరలించిన గిరిజనేతర గ్రామం. ఈ గ్రామాన్ని 2016 జూన్ 16 న పునరావాసాలకు తరలించారు.ఈ గ్రామంలో కొంత భాగాన్ని తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం హుకుంపేట శివారుకి, మరికొంత భాగాన్ని జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామ శివారుకి, మరికొంత పాతపైడిపాక సమీపంలో ఉన్న మిగులు భూములలోకి తరలించారు. పైడిపాకలో 538 ఎకరాల సాగు భూములను సేకరించారు, పరిహారం తప్ప భూములకు భూములు ఇవ్వకపోవడం వలన రైతాంగం పనులు కోసం వలసలు పోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. 483 కుటుంబాలు అదనపు పరిహారం కోసం ఎదురు చూస్తున్నాయి. దీనికి తోడు పునరావాస కాలనీలు బేస్‌మెంటు, మొండిగోడల స్థాయిలోనే ఉన్నాయి. ప్రధాన రహదారి నుంచి గ్రామా నికి సుమారు 700 మీటర్ల మేర ఎనిమిదేళ్లుగా రోడ్డు కూడా వేయలేదు. గ్రామంలో కల్వర్టులు లేకపోవడం వలన వర్షాలకు కొండవాగుల నీరు కాలువలు గ్రామానికి ఉన్న సాధారణ రహదారులు కూడా కొట్టుకుపోయి రాకపోకలు సాగించడానికి ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎనిమిదేళ్ళుగా ఈ గ్రామానికి శ్మశాన స్థలం లేక మృతదేహాలను దూర ప్రాంతాలైన తూర్పుగోదావరి జిల్లా వేగేశ్వరపురం, కొవ్వూరు గ్రామాలకు తరలిస్తున్నారు. కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా గ్రామానికి లేదని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు నాన్ షెడ్యూలు గ్రామమైన ఈ గ్రామాన్ని షెడ్యూలు గ్రామమైన ఇటుకలకోట పంచాయతీలో విలీనం చేయడం వల్ల గిరిజనేతరులు రాజకీయంగా స్థానిక ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆ..19 గ్రామాలకు ఉపాధి లేక..

ఇక సెకండ్ ఫేజ్‌లో 19 గ్రామాలను తరలించారు. కొత్తూరు, కోండ్రుకోట,మాదాపురం, తల్లవరం, గాజుల గొంది, పెద్దూరు, వాడపల్లి, యర్రవరం, సరుగుడు, కొత్తమామిడి గొంది, పల్లపూరు, తూటిగుంట, పైడాకులమామిడి, చీడూరు, శివగిరి, టేకూరు, కొరుటూరు, శిరివాక, తెల్లదిబ్బల గ్రామాలను పోలవరం గ్రామానికి 50, 60 కిలోమీటర్ల దూరంలో బుట్టాయి గూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, రెడ్డిగణపవరం ఇతర మండలాలకు తరలించారు. బ్యాంకు ఖాతాలకు పరిహారం పడుతుందనే ఆశతో తరచూ పోలవరం బ్యాంకుకి వచ్చి వెళుతున్నారు. ఆయా గ్రామాల్లో ఉపాధిలేక అక్కడి నుంచి బయట గ్రామాలకు వలస వెళ్ళవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమికి భూమిగా వివాదాల్లో ఉన్న భూములు అధికారులు చూపి చేతులు దులుపుకున్నారని, పట్టాలు అప్పగించకపోవడం వల్ల స్థానిక భూముల గిరిజనులతో తరచూ భూతగాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ 18 ఏళ్ల నిండిన యువతకు పరిహారాలు అందలేదని, గ్రామాలు తరలించే నాటికి కటాఫ్ డేట్‌గా నిర్ణయించి పరిహారాలు ఇవ్వాలని కోరుతున్నారు.

తమకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయకపోవడంతో గడిచిన ఎనిమిదేళ్ళుగా అసెంబ్లీ ఎన్నికలు తప్ప అన్ని ఎన్నికలను బహిష్కరిస్తూ వస్తున్నామన్నారు.



తోటగొందిలో శిథిలావస్థకు చేరిన వాటర్‌ట్యాంకు

అదనపు పరిహారం కోసం ఎదురుచూపులు

చేగొండపల్లి, దేవరగొంది, మామిడిగొంది, శింగన్నపల్లి గ్రామాలు పస్ట్ పేజ్‌లో పునరావాసాలకు తరలించిన ఎనిమిది గ్రామాల్లో ఉన్నాయి. ఈ నాలుగు గ్రామాల ప్రజలు సైతం అదనపు పరిహారాల కోసం ఎదురుచూపులు చూస్తున్నవారే.చేగొండపల్లి గ్రామంలో ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ , దేవరగొంది, మామిడిగొంది గ్రామాల్లో ఇ.ఎఫ్ శాడిల్ డ్యాంలు, కుడి కనెక్టివిటీలో ప్రధానమైన జంట గుహలు నిర్మించారు. చేగొండపల్లి గ్రామంలో 329 ఎకరాల భూములు సేకరించారు. భూమికి భూమి విషయంలో సాగుకి పనికిరాని భూములిచ్చారని మరో తొమ్మిదిన్నర ఎకరాల భూమి ఇవ్వవలసి ఉండగా నేటికీ చూపలేదని పరిహారాల కోసం ఎదురు చూస్తున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవరగొంది పునరావాస కాలనీని నాన్ షెడ్యూల్ ప్రాంతమైన పోలవరం పంచాయతీలో విలీనం చేయడం వల్ల గిరిజన ఫలాలు దూరమవుతాయని దేవర గొంది గ్రామస్థులు గతంలో ఆందోళనలు చేసి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. దీంతో స్పందించిన అధికారులు ప్రగడపల్లి పంచాయతీలో షెడ్యూలు గ్రామమైన రామ న్నపాలెం గ్రామం సమీపంలో ఆ గ్రామస్థులకు స్థలాలు కేటాయించారు. దీంతో దేవరగొంది గ్రామస్థులకు పోలవరం పంచాయతీలో నివాసాలు, రామన్నపాలెంలో స్థలాలు దక్కాయి. దాదాపు అన్ని కుటుంబాలు పోలవరం పంచాయ తీలో ఉన్న పునరావాస కాలనీలలోనే నివాసం ఉంటున్నారు. ఈ గ్రామానికి సైతం శ్మశాన భూమి లేదు.



మావుళ్లమ్మకు గజమాల

భీమవరంటౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : మావుళ్లమ్మ సోమవారం భక్తులకు గజ మాలతో దర్శనం ఇచ్చారు. ఆకివీడు నుంచి మావుళ్లమ్మ అమ్మ వారికి 23 ఏళ్లుగా గజమాల పంపుతున్న ఆకివీడు లక్ష్మీ గణపతి పండ్లు పూల వర్తక సంక్షేమ సంఘం వారు 140 కేజీల పూలతో అమ్మవారికి భారీ గజమాల అందిస్తున్నారు. అందులో బాగంగా సోమవారం గజమాల అందించగా ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు చేసి అమ్మవారికి అలంకారం చేశారు. సంఘం అధ్యక్షుడు షేక్ బాబ్జి, గౌరవ అధ్యక్షుడు కొండ శ్రీను ఉపాధ్యక్షుడు గంటా నాని పాల్గొన్నారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ దాతలకు అమ్మవారి ప్రసాదం అందించారు.



రావి ఆకుపై బాలకృష్ణ చిత్రాన్ని గీసిన జ్యోష్ణప్రియ

రావి ఆకుపై బాలకృష్ణ చిత్రం

కామవరపుకోట, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : హిందూపురం ఎమ్మెల్యే, హీరో నందమూరి బాలకృష్ణకు ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ఇచ్చిన సందర్భంలో కామవరపుకోట మండలం రావికంపాడు గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని సూరపరెడ్డి జ్యోష్ణప్రియ రావి ఆకుపై బాలకృష్ణ రూపాన్ని చిత్రీకరించింది. జ్యోష్ణప్రియను స్థానిక ప్రజా ప్రతినిధులు, తెలుగు టీచర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

బాలికలకు కరాటే శిక్షణ

ఫిబ్రవరి 1 నుంచి మార్చి 15 వరకు క్లాసులు

జిల్లాలో 24,642 మంది విద్యార్థినులు

భీమవరం రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఆడపిల్లలకు ధైర్యం నింపేందుకు విద్యాశాఖ కరాటే శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షా ప్రవీక్షణ అనే కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు కరాటేలో శిక్షణ ఇస్తారు. 45 రోజులపాటు సాగే కరాటే శిక్షణలో 20 సెషన్లుగా తర్ఫీదు ఇస్తారు. జిల్లాలోని కరాటే శిక్షకులను ఎంపిక చేసి వారి ద్వారా ప్రతీ పాఠశాలలోను బాలికలకు కరాటే నేర్పిస్తారు. జిల్లాలోని 230 సెకండరీ లెవెల్ స్కూల్స్‌లో 24 వేల 642 మంది ఆడపిల్లకు ఈ శిక్షణ అందిస్తారు. తమను తాము ఎలా రక్షించుకోవాలనేది ప్రధానంగా నేర్పుతారు.



ఎంతో ఉపయోగం : సీఎంవో చంద్రశేఖర్



ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చేనెల 1 నుంచి విద్యార్థినులకు కరాటేలో శిక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. ఆసక్తిగల వారికి మాత్రమే శిక్షణ ఉంటుంది. విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మార్చి 15 వరకు శిక్షణ జరుగుతుంది. మంచి శిక్షకుల చేత తర్ఫీదు ఇప్పిస్తున్నాం.

సీఎస్‌ఆర్ ఫండ్స్‌కు రూ.25 లక్షలు అందజేత



భీమవరం టౌన్, జనవరి 27 (ఆంధ్ర జ్యోతి) : సీఎస్‌ఆర్ ఫండ్స్ అందజేయడం ద్వారా జిల్లా అభివృద్ధిలో పారిశ్రామిక వేత్తలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉండి మండలం వేంద్ర గ్రామం వెల్కమ్ ఫిషరీస్ లిమిటెడ్ అధినేత కె.సౌదాలతీఫా తండ్రి కె.ఆనంద్‌తో కలిసి సీఎస్‌ఆర్ ఫండ్స్ (కోపరేటివ్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ ఫండ్స్) కింద రూ.25 లక్షల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి అంతా ప్రభుత్వ వ్యయంతోనే చేప ట్టాలంటే సాధ్యం కాదని వివిధ వర్గాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ నిబంధనల మేరకు సీఎస్‌ఆర్ ఫండ్స్‌రెండు శాతం నిధులను జిల్లా యంత్రాంగానికి అందజేయాలన్నారు. సీఎస్‌ఆర్ నిధులను ఇప్పటికే జిల్లాలోని వివిధ అత్యవసర పనులకు వినియోగిస్తున్నట్లు తెలిపారు.

ఉద్యాన వర్శిటీ ఉద్యోగుల వరద సాయం



తాడేపల్లిగూడెం రూరల్ జనవరి 27 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో సంభవించిన వరదలలో నష్టపోయిన కుటుంబాలకు డాక్టర్ వైఎస్‌ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉద్యోగుల ఒక రోజు జీతం రూ.12 లక్షల 70 వేల 326లను ఉప కులపతి డాక్టర్ కె.గోపాల్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు అందించారు. ఈ సందర్భంగా ఉద్యాన విశ్వవిద్యాలయ క్యాలండర్‌ను ఆయన ఆవిష్క రించారు. రిజిస్ట్రార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

లేగ దూడల అందాల పోటీలు



ప్రథమ బహుమతి పొందిన ఆవు దూడ

భీమడోలు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలు సద్వినియోగపర్చుకుని రైతులు ఆర్థికంగా ఎదగాలని పూళ్ళ గ్రామ సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అన్నారు. పూళ్ళ శివారు ఎంఎంపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో పశువులకు వచ్చే గర్భకోశ వ్యాధులకు శిబిరం, లేగదూడల అందాల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో నాలుగు నెలలోపు ఉన్న 54 దూడలు గల దూడలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి స్థానిక గ్రామస్థుడు ఆంజనేయులకు చెందిన లేకదూడ ఎంపికైంది. అలాగే ద్వితీయ, తృతీయ బహుమతులు కె.రాజు, లేగడపల్లి మల్లేశ్వరరావుకు చెందిన లేగదూడలు ఎంపికయ్యాయి. వీరికి బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచ్ వెంకన్న, టీడీపీ నేతలు నత్తులు, సురేష్‌గోపాల్, పశుసంవర్ధకశాఖ సిబ్బంది ఏసురత్నం, వైద్యులు ఇక్కుర్తి సాయి రమేష్, హరికృష్ణ, గోపాలమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ జెండా రూపొందించిన సత్యనారాయణకు రూ.5వేలు పింఛన్



పుంగనూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): సొంత ఇంటిని అమ్ముకుని నాలుగేళ్ల పాటు శ్రమించి రూ.6.50 లక్షల వ్యయంతో అతుకులు, కుట్లు లేకుండా జాతీయ జెండాను రూపొందించిన అచంట నియోజకవర్గం వేమవరం గ్రామానికి చెందిన ఆర్.సత్యనారాయణకు ప్రతినెలా రూ.5 వేలు పింఛన్ ఇస్తానని బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ తెలిపారు. ఒకే వస్త్రంపై ఒకే దారంతో 12 అడుగుల పొడవు, ఎనిమిది అడుగుల వెడల్పు జాతీయ జెండాను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ విషయం తెలిసి ఆయనను ఆహ్వానించి సత్కరించినట్లు చెప్పారు. ఇకపై ప్రతినెలా ఆయనకు రూ.5వేలు పింఛన్ అందజేయనున్నట్లు చెప్పారు.



సీనియర్ కోచ్ రత్నాకర్‌రావుని సత్కరిస్తున్న యూత్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు

భీమవరం యూత్ క్లబ్‌లో జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు

భీమవరం అర్బన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : క్రీడల ద్వారా విద్యార్థుల్లో ప్రవీణ్యం పెరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో రాణించేలా ప్రోత్సహించాలని యూత్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు గోకరాజు వెంకట నర్సింహరాజు సూచించారు. యూత్ క్లబ్‌లో కనుమూరు సూర్యనారాయణ రాజు మెమోరియల్ జాతీయస్థాయి అండర్-16 బాల బాలిక టెన్నిస్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభించారు. సభలో యూత్ కల్చరల్ క్లబ్ గౌరవాధ్యక్షుడు, అధ్యక్షుడు పీవీఎల్ నర్సింహరాజు, గోకరాజు వెంకట నర్సింహరాజులు మాట్లాడుతూ పిల్లల్లో టెన్నిస్ క్రీడ పట్ల ఆసక్తి పెంపొందించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. 5 రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ టెన్నిస్ కోచ్ రత్నాకర్‌రావును ఘనంగా సత్కరించారు. క్లబ్ సభ్యులు పేరిచర్ల వెంకట శ్రీనివాసరాజు, ఎంవీఎస్ సీతారామరాజు, మంతెన సత్యనారాయణరాజు, కేవీ సత్యనారాయణ, డీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

2న మంగళగిరిలో పారా అథ్లెటిక్స్

ఏలూరురూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని 6వ బెటాలియన్ పోలీస్ గ్రౌండ్‌లో ఫిబ్రవరి 2వ తేదీన 7వ రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు చెల్లా జాకబ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లాలోని దివ్యాంగ, పారా అథ్లెటిక్స్, పారా క్రీడాకారులు ఈనెల 31వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కార్యదర్శులు జగదీష్ కోరారు. మరింత సమాచారానికి 93969 83333 నంబర్లో సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆకట్టుకున్న నృత్యాలు

భీమవరం టౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) :మావుళ్లమ్మ వార్షిక మహోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి కొటికలపూడి గోవిందరావు కళా వేదికపై నిర్వహించిన కూచిపూడి, భరత నాట్యాలు ఆకట్టుకున్నాయి. భీమవరానికి చెందిన రుద్రాణి కూచిపూడి కళానిలయం వారిచే సాయంత్రం చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. 6 నుంచి 8 గంటల వరకు మయూరి డ్యాన్సు అకాడమి కూచిపూడి నృత్యప్రదర్శన చేశారు చిన్నారులు చేసి నృత్యాలు అలరించాయి. రాత్రి 8 గంటలకు మావుళ్ళమ్మ నాట్యమండలి వారిచే సత్యహరిశ్చంద్ర నాటకం ప్రదర్శించారు.









సదస్సులో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి సునీల్‌కుమార్

మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారం

» జిల్లా జడ్జి సునీల్‌కుమార్

ఏలూరు క్రైం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కేసుల త్వరితగతిన పరిష్కరించడానికి మధ్య వర్తిత్వం ఉపయోగపడుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి ఎం సునీల్ కుమార్ తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రిటైర్డ్ న్యాయమూర్తులు, ఎంపిక చేసిన న్యాయ వాదులు, సోషల్ వర్కర్లకు 40 గంటల శిక్షణ తరగతులను సోమవారం ఆయన ప్రారంభిం చారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రతి పాదించిన రిసోర్స్ పర్సన్స్‌తో న్యాయవాదులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. రాజీకి అవకాశమున్న కేసులలో కక్షిదా రులకు శాస్త్రీయ కౌన్సెలింగ్‌తో కేసులను త్వరిత గతిన పరిష్కరించవచ్చన్నారు. చిన్న గొడవలతో న్యాయస్థానాలను ఆశ్రయించడంవల్ల కేసుల సంఖ్య విపరీతగా పెరిగిపోయిందని, దీనిని అధిగమించడానికి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారు మధ్యవర్తిత్వాన్ని ఏవిధంగా ఉప యోగించుకోవాలి, కక్షిదారులకు ఏవిధంగా కౌన్సె లింగ్ నిర్వహించాలనే అంశంపై న్యాయవా దులు, సోషల్‌వర్కర్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో మొదటిగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయమని, న్యాయవాదులు అవకాశాన్ని ఉపయోగించుకుని కక్షిదారులకు నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయాధికారులు పి.మంగాకుమారి, జి.రాజేశ్వరి, ఎస్ ఉమా సునంద, ఎ.మేరీ గ్రేస్‌కుమారి, కె.రత్న ప్రసాద్, ఏలూరు బార్ అధ్యక్షుడు కోనే సీతారామ్, పుష్పగుప్తా, దీపక్ డింగరా, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాలు సకాలంలో పూర్తి కావాలి

రోడ్లు, భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి


పెదపాడు వద్ద రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చింతమనేనితో కలిసి పరిశీలిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

పెదపాడు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రోడ్ల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్లను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. పెదపాడు మం డలం పెరికీడు నుంచి వంగాయగూడెం వరకు 18.16 కిలోమీటర్ల మేర రూ.58 కోట్లతో చేపట్టిన రహదారి అభివృద్ధి, మూడు కల్వర్టు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. మం త్రి జనార్దన్‌రెడ్డికి పనులను ఎమ్మెల్యే ప్రభాకర్ తెలియజేయగా, వాటిని స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో గుత్తా అనిల్, గారపాటి రామసీత, అక్కినేని వంశీకృష్ణ, కొత్తూరు చినబా బు, పొలుపర్తి కన్నారావు, మరడాని రవి, ఆర్‌అండ్‌బీ అధికారులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

మంత్రికి స్వాగతం

ఏలూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రూ97.90 కోట్లతో 682 కిలో మీటర్ల రహదారి అభివృద్ధి పనులు చేపట్టామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి వివరించారు. రెవెన్యూ గెస్ట్‌హౌస్‌కు వచ్చిన మంత్రికి కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు చింతమనేని ప్ర భాకర్, ఎమ్మెల్యే బడేటి చంటి పూలమొక్కలు అంద జేసి స్వాగతం పలికారు. ఆర్‌అండ్‌బి శాఖ రోడ్ల నిర్మాణ పురోగతిపై ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రి జనార్ధనరెడ్డి తిలకించారు. జిల్లాలో ఇప్పటి వర కు 345 కిలోమీటర్ల మేర మరమ్మతులు పూర్తి చేశామని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జి.జాన్‌మోషే, ఆర్డీవో అంబ రీష్, కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, తహసీల్దార్ జీవీ శేషగిరి, ఆర్‌అండ్‌బి ఈఈ కిశోర్‌బాబు, డీఈలు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు కంపెనీల పేర్లే పలకలేరు

ఎంఏ షరీఫ్


విలేకరులతో మాట్లాడుతున్న ఎంఏ షరీఫ్

నరసాపురం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడు నెలల కాలంలో రాష్ట్రంలో 50 కంపెనీలు, రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని మైనార్టీ సెల్ సలహాదారు ఎంఏ షరీఫ్ అన్నా రు. నరసాపురంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ల దావోస్ పర్యటన విజయవంతమైందన్నారు. చంద్రబాబు పాలనపై నమ్మకంతో అనేక కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపా యన్నారు. అయితే వైసీపీ నాయకులకు ఈ కంపెనీల పేర్లు కూడా తెలియవని, కనీసం పలకను కూడా పలకలేరని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వంలో పెట్టుబడులు లేవు, ఉన్న కంపెనీలు కూడా జే ట్యాక్స్ కట్టలేక రాష్ట్రం నుంచి పక్క రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు.

రేపు రాజమండ్రిలో మాజీ సైనికుల సదస్సు

ఏలూరు రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రాజమండ్రిలో ఈనెల 29న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాజీ సైనికుల కోసం అవగాహన సదస్సు జరగనుంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సైనిక సంక్షేమ అధికా రుల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సైనిక సంక్షేమ అధికారి కేవీ.సాయిప్రసాద్‌రాజు సోమవారం తెలిపారు. సదస్సులో పింఛన్, రికా ర్డ్ అప్‌డేట్ సమస్యలు చర్చించడం జరుగుతుం దన్నారు. మాజీ సైనికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారానికి 86888 17953 నెంబర్లో సంప్ర దించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



ఆంధ్రా షుగర్స్‌కు ప్రత్యేక అవార్డు

సామాజిక సేవా విభాగంలో ఆంధ్రా షుగర్స్ ప్రత్యేక అవార్డు అందుకుంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రా షుగర్స్ ప్రతినిధి పీవీవీఎస్. విశ్వనాథ్ కుమార్, బలుసు కామేశ్వరరావుకు కలెక్టర్ చదలవాడ నాగరాణి అవార్డు అందజేశారు.
తణుకు, ఆంధ్రజ్యోతి

పరీక్షా సమయం

ఉన్నత విద్యకు (డిగ్రీ / ఇంజనీరింగ్ / మెడిసిన్)కు గేట్‌వే గా పరిగణించే ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం కానున్నాయి. తొలుత ఎథిక్స్, మానవ విలువలు, పర్యావరణ విద్య పరీక్షలు, తర్వాత ప్రాక్టికల్స్, మార్చిలో పబ్లిక్ పరీక్షలు జరుగుతాయి. ఏలూరు జిల్లాలో పరీక్షల నిర్వహణకు అధికారులు క్షేత్రస్థాయి కార్యాచరణ చేపట్టనున్నారు.



- » ఇంటర్మీడియట్ పరీక్షలపై నేడు సన్నాహక సమావేశం
- » 1న ఎథిక్స్, మానవ విలువల పరీక్షలు ప్రారంభం
- » 5 నుంచి ఒకేషనల్ ప్రాక్టికల్స్
- » 10 నుంచి జనరల్ ప్రాక్టికల్స్
- » నెలాఖరుకు హాల్ టికెట్ల జారీ

ఏలూరు అర్బన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్‌లో తప్పనిసరి అర్హతా పరీక్షలుగా నిర్దేశించిన తొలి పరీక్ష ఫిబ్రవరి 1న ఎథిక్స్, మానవ విలువలు, 3న పర్యావరణ విద్య పరీ క్షలు జరుగుతాయి. ఏలూరు జిల్లాలోని 137 జూనియర్ కళాశాలల్లో మొత్తం 18,453మంది విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. గతంలో ఇంటర్ చదివి ఈ పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు ప్రస్తుత పరీక్షలకు హాజరయ్యే వెసులుబాటు కల్పించారు. ఈ పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు మంగళ వారం ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. ఏలూరు జిల్లాలో ప్రథమ సంవత్సరం విద్యా ర్థులు 18,453 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 15,058మంది కలిపి మొత్తం 33,511 మంది ఇంటర్ పరీక్షలకు హాజరుకావాల్సి ఉంది.

5నుంచి ప్రాక్టికల్ పరీక్షలు

ఫిబ్రవరి 5నుంచి 20 వరకు రోజుకు రెండు సెషన్లలో ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీ క్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలతో పాటు 29న జనరల్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహ ణపై ఎగ్జామినర్లకు సమావేశం జరుగనుంది. ఏలూరు జిల్లాలో ప్రథమ సంవత్సరం ఒకేషనల్ ప్రాక్టికల్స్‌కు 2409 మంది, ద్వితీయ సంవత్సరం 1780మంది దరఖాస్తు చేసుకున్నారు. జనరల్ విభాగం ప్రాక్టికల్స్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు మాత్రమే జరుగుతాయి. ఇవి ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు 66 పరీక్ష కేం ద్రాల్లో నాన్‌జంబ్లింగ్ విధానంలో నిర్వహిస్తారు. ప్రాక్టికల్స్‌కు బోటనీ సబ్జెక్టు విద్యార్థులు 3021 మంది, జువాలజీ 3019, ఫిజిక్స్ కెమిస్ట్రీ 10,354 మంది చొప్పున హాజరుకావాల్సిఉంది. కాగా థియరీ పరీక్షలు మార్చి 1నుంచి 20 వరకు జరుగుతాయి. బ్రిడ్జి కోర్సు పరీక్షలు మినహా ప్రధాన పరీక్షలు 15వతేదీతో ముగుస్తాయి.

హైస్కూల్ ప్లస్ విద్యార్థులు తక్కువ

జగన్ ప్రభుత్వం మండలానికో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ ప్లస్ పేరుతో ఏర్పాటుచేసిన జడ్పీ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు తక్కువ మంది ఉన్నారు. జిల్లాలో మొత్తం 33 కళాశాలలు ఉండగా 26 హైస్కూల్ ప్లస్‌లో మాత్రమే ప్రవేశాలు జరగడం గమనార్హం. వీటిలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 437మంది, ద్వితీయ సంవత్సరం 192 మంది కలిపి మొత్తం 629 మంది హాజరుకావాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో వివిధ కారణాలతో విఫలమైన ఈ హైస్కూల్ ప్లస్‌లను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉపసంహరించనున్నట్టు ఇటీవల ప్రతిపాదిం చిన ఐదు బడుల విధానంలో ప్రభుత్వం స్పష్టం చేసింది. వీటిలో చదువుతున్న ప్రథమ సంవ త్సరం విద్యార్థులు వచ్చే ఏడాది నుంచి మరో కళాశాలకు మారాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

60 శాతం హాజరు కలకలం

ఇంటర్మీడియట్‌లో హాజరు 60 శాతం కంటే తక్కువ వున్న విద్యార్థులు పరీక్షలు అనర్హులని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో కలకలం రేగింది. 60 నుంచి 75 శాతం హాజరు ఉంటే సహేతుక కారణాలు చూపి కాండోనేషన్ ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరయ్యే వెసులుబాటు కల్పించారు. ఏలూరు జిల్లాలో 60శాతం కనీస హాజరు లేని విద్యార్థుల సంఖ్య కళాశాలల వారీగా నిర్ధారణ చేయనున్నారు.

ఈ దఫా ఇంటర్ పరీక్షలకు జిల్లాలో వేలేరు పాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, భీమడోలు, కలిదిండి పరీక్ష కేంద్రాలను సమస్యాత్మక కేంద్రా లుగా గుర్తించారు. ఇక్కడ ఇంటర్ పరీక్షల నిర్వ హణలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అధికారులు ముందస్తు చర్యలతో సిద్ధమవడానికి ప్లాన్‌చేస్తున్నారు.

పశ్చిమలో 37,431 మంది

భీమవరం రూరల్: పశ్చిమగోదావరి జిల్లాలో 104 ప్రభుత్వ, ప్రవేట్ జూనియర్ కళాశాలల నుంచి 37,431 మంది విద్యార్థులు ఇంటర్ పరీ క్షలు రాయనున్నారు. ఇంటర్ ప్రదమ సంవత్సర పరీక్షలకు జనరల్ నుంచి 17,454 మంది ఒకేష నల్ నుంచి 2,059 మంది పరీక్షకు హాజరుకాను న్నారు. ద్వితీయ సంవత్సరానికి సంబందించి జనరల్ 16,114 మంది, ఒకేషనల్‌లో 1804 మంది హాజరుకానున్నారు. 26 ప్లస్- 1 ప్రభు త్వ జూనియర్ కళాశాల నుంచి మొదటి సంవ త్సరంనుంచి 268 మంది విద్యార్థులు, 210 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు.

వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్స్ : చంద్రశేఖరబాబు, ఆర్ఐవో



ప్రాక్టికల్స్ పరీక్షలకు నెలాఖరులోగా, థియరీ పరీక్షలకు ఫిబ్రవరి మూడో వారంలో హాల్ టిక్కెట్లు పొందవచ్చు. ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్, సంబంధిత కళాశాల లాగిన్‌లో హాల్‌టికెట్స్ అందుబాటులో ఉంటాయి. నేరుగా విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరుకావచ్చు. ట్యూషన్ ఫీజు, ఇతర ఫీజులు చెల్లించలేదన్న కారణాలతో విద్యార్థులకు హాల్ టిక్కెట్ల జారీలో అవాంతరాలు, ఇబ్బందులపై నేరుగా ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతాం. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేందుకు చాట్రాయి, ధర్మాజీగూడెం హైస్కూ ల్ ప్లస్‌లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేశాం.

ఆడుకుంటూ.. చెరువులో మునిగిపోయారు

పాలకొల్లులో యువకుడు, దెందులూరు మండలం సీతంపేటలో బాలుడు దుర్మరణం

స్నేహితులతో సరదాగా ఆడుకుంటున్న యువకుడు, బాలుడు చెరువులో పడి దుర్మరణం పాలయ్యారు. పాలకొల్లు పట్టణంలో కుళాయి చెరువు సమీపంలోని తోటలో ముగ్గురు యువకులు కర్ర, బిళ్ల ఆడుకుంటున్నారు. చెరువులో పడిన బిళ్ల తీయడానికి దిగిన ముగ్గురు యువకుల్లో ఒకరు గల్లంతయ్యారు. గాలింపు చర్యల అనంతరం అతడి మృతదేహం లభ్యమైంది. దెందులూరు మండలం సీతంపేటలో ఆదివారం ముగ్గురు బాలలు ఆడుకుంటూ ఉండగా ఒక బాలుడు అదుపు తప్పి చెరువులో పడిపోయాడు. సోమవారం అతడి మృతదేహం లభ్యమైంది.



పాలకొల్లు చెరువులో గాలింపు చర్యలు, (ఇన్‌సెట్) మృతుడు హరికృష్ణ (ఫైల్)
సీతంపేట నాగుల చెరువులో గాలిస్తున్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది (ఇన్‌సెట్) శివ శంకర్ (ఫైల్)

పాలకొల్లు టౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కుళాయి చెరువులో పడి మితకాని హరికృష్ణ (17) మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుళాయి చెరువు సమీపంలోని తోటలో ముగ్గురు యువ కులు సోమవారం సాయంత్రం కర్ర, బిళ్ల ఆడు కుంటున్నారు. బిళ్ల కుళాయి చెరువులో పడడంతో ముగ్గురు యువకులు చెరువులో దిగా రు. చెరువులో సుమారు 12 అడుగుల లోతు నీరు నీరు ఉంది. ముగ్గురు కలిసి గూటి బిళ్లను తీస్తుండగా ప్రమాదవశాత్తు మితకాని హరికృష్ణ గల్లంతయ్యాడు. మిగిలిన ఇద్దరు ఒడ్డుకు చేరు కుని స్థానికులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ బి.విజయ సా రథి, పట్టణ పోలీసులు, తహసీల్దార్ దుర్గా కిశోర్, రెస్క్యూ టీమ్ గజ ఈతగాళ్లను రప్పించి, చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. నరసా పురం డీఎస్పీ శ్రీవేద సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను పరిశీలించారు. చీకటి పడడంతో జనరేటర్ సహాయంతో లైట్లు వెలిగించి గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో యువకుడి మృతదేహం లభ్యమైంది. యువకు డి తండ్రి అప్పన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడి మృతదేహం లభ్యం

దెందులూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆడుకుంటూ అదుపుతప్పి చెరువులో పడి గల్లం తైన బాలుడి మృతదేహం సోమవారం రాత్రి లభ్యమైంది. సీతంపేట గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలు ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో నాగుల చెరువు సమీపంలో ఆడుకుం టున్నారు. గుజ్జుల నాగరాజు చిన్న కుమారుడు శివశంకర్ (10) అదుపుతప్పి చెరువులో పడి పోయాడు. పిల్లలు గ్రామస్తులకు తెలపడంతో తల్లిదండ్రులు గ్రామస్తులు గాలింపు చర్యలు చెప్పట్టారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేప ట్టారు. చెరువు చాలా లోతు ఎక్కువ కావడం, నీరు ఎక్కువగా ఉండడంతో ఆదివారం రాత్రి వరకు ఆచూకీ లభ్యం కాలేదు. సోమవారం ఉదయం నుంచి తహసీల్దార్ సుమతి, ఎస్ఐ శివాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో చెరువు లో గాలింపు చర్యలు కొనసాగించారు. సోమ వారం రాత్రి బాలుడు శివశంకర్ మృతదేహం లభ్యమైంది. బాలుడి మృతితో తల్లిదండ్రుల రోదన చూపరులను కలచివేసింది. గ్రామంలో విషాదం అలుముకుంది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

కత్తితో పొడిచి.. కాళ్లు కట్టి.. కాల్వలో పడేశారు

కొప్పర్రు కాల్వలో వ్యక్తి మృతదేహం


గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహం

నరసాపురం రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యో తి): జిన్నూరు పంట కాల్వలో సోమవారం కొట్టుకొచ్చిన వ్యక్తి మృతదేహం సంచలనం కలి గించింది. పొట్టలో కత్తి పోటుతో పాటు కాళ్లు కట్టేసిన మృతదేహం సోమవారం కొప్పర్రు గ్రా మం వద్దకు కొట్టుకు వచ్చింది. పథకం ప్రకారం హత్య చేసి కాల్వలో పడేసి ఉండవచ్చని పోలీ సులు, స్థానికులు భావిస్తున్నారు. గుర్తుపట్టలేని విధంగా ఉన్న మృతదేహాన్ని గ్రామస్తుల సమాచారంతో పోలీసులు వెలికితీసి పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రూరల్ ఎస్ఐ వెంకట సురేష్ తెలిపిన వివరాల ప్రకారం పాలకొల్లు మండలం వెలివెలి నుంచి మొగల్తూరు మండలం శేరేపాలెం వెళ్లే పంట కాల్వలో కుళ్లిన స్థితిలో మృతదేహాన్ని గ్రామస్తు లు గమనించారు. ఈ సమాచారాన్ని వీఆర్వోకు తెలియజేశారు. వీఆర్వో నాగేంద్ర సంఘటన స్థలాన్ని సందర్శించి రూరల్ పోలీసులకు సమా చారం ఇచ్చారు. మృతదేహాన్ని పోలీసులు వెలికితీయగా కాళ్లు కట్టేసి, పొట్టలో కత్తిపోటు గాయాలున్నాయి. హత్యచేసి కాల్వలో పడేసి ఉండవచ్చని భావిస్తున్నారు. ఎక్కువ రోజులు నీళ్లలో ఉండడం వల్ల కుళ్లిపోయి గుర్తు పట్టలేని విధంగా ఉంది. డీఎస్పీ శ్రీవేద, రూరల్ సీఐ దుర్గాప్రసాద్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ ఎస్ఐ వెంకట సురేష్ తెలిపారు.

అదృశ్యమైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి


గోదావరిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతదేహం

యలమంచిలి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): వీరవాసరం మండలం జొన్నలపాలెం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మెతుకుమెల్లి నాగ వెంకటసతీష్ (33) మృతదేహం సోమవారం బాడవ సమీపంలో గోదావరిలో లభ్యమైంది. బెంగళూరు సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న సతీష్ వర్క్ ఫ్రం హోంగా ఇంటివద్ద నుంచి విధులు నిర్వర్తిస్తున్నాడు. భీమవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంధువును చూసి వస్తానని శనివారం వెళ్లిన సతీశ్ తిరిగిరాలేదు. మోటారుసైకిల్ చించినాడ బ్రిడ్జిపై ఉండడంతో కుటుంబసభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గోదావరిలో గాలింపు చర్యలతో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ గుర్రయ్య తెలిపారు. సతీష్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.

క్రైమ్ కార్నర్


జాతీయ రహదారిపై తిరగబడిన ట్రాక్టర్

ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ

ఇద్దరి మృతి, ఒకరికి గాయాలు

దెందులూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై ట్రాక్టర్‌ను వెనక నుంచి ట్రాలీ లారీ ఢీకొట్టడంతో ఒక్కసారిగా తిరగబ డింది. ట్రాక్టర్ కింద చిక్కుకున్న ఇద్దరు అక్క డిక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయా లయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం ఉండి మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన డోల్లా జోషి, బోడా చందు, ఈలి సన్ని వరి సాగులో దమ్ము పనులకు 15 రోజుల క్రితం గుంటూరు వెళ్లారు. సోమవారం తెల్లవా రుజామున గుంటూరు నుంచి ట్రాక్టర్‌పై తిరిగి వస్తున్నారు. సత్యనారాయణపురం అడ్డరోడ్డు దాటిన తరువాత ట్రాక్టర్‌ను ట్రాలీ లారీ వెనక నుంచి బలంగా ఢీకొంది. ట్రాక్టర్ తిరగబడి డోల్లా జోషి(40) బోడా చందు (22) అక్కడి క్కడే మృతి చెందారు. సన్నికి తీవ్ర గాయాల య్యాయి. ఈ సంఘటనపై దెందులూరు ఎస్ఐ శివాజీ కేసు నమోదుచేసి గాయపడిన వ్యక్తిని, మరో ఇద్దరి మృతదేహాలను ఏలూరు ప్రభుత్వా సుపత్రికి తరలించారు.

గాయపడిన బాలుడి మృతి

మండవల్లి జనవరి 27(ఆంధ్రజ్యోతి): భైరవపట్నంలో ఈ నెల 24 రాత్రి పిట్టలోళ్ల గుడిసెలు దగ్ధమైన సంఘటనలో గాయపడిన వారిలో మూడేళ్ల బాలుడు చికిత్సపొందుతూ మృతి చెందాడు. అగ్ని ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఆరుగురు గుంటూరు జీజీహెచ్ చికిత్స పొందుతున్నారు. మూడేళ్ల చిన్నారి విక్కీ మృత్యువుతో పోరాడి ఆదివారం మృతి చెందా డు. తీవ్రగాయాలైన షారుక్‌ఖాన్, అను, వంశీ పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చిన్నారి మృతితో భైరవపట్నంలో విషాదఛాయలు అలముకున్నాయి.

భార్య మాట్లాడడం లేదని..

పెదవేగి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : భార్య మాట్లాడడం లేదని మనస్తాపంతో భర్త పురు గుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెదకడిమికి చెందిన కొర్రపాటి రాజేష్, అతడి భార్య మధ్య ఏడాదిగా మనస్పర్ధలున్నాయి. ఐదు నెలల క్రితం రాజేష్ భార్య ఉపాధికోసం కువైట్ వెళ్లింది. అప్పటి నుంచి భార్య అతడితో మాట్లాడకపోవడంతో మనస్తాపానికి గురైన రాజేష్ ఆదివారం పురుగుమందు తాగాడు. బం ధువులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకె ళ్లగా పరిస్థితి విషమించడంతో గుంటూరు తర లించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడి ఇంటిపై దాడి



పెదవేగి, జనవని 27 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ దెందులూరు నియోజక వర్గం కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి ఇంటిపై సోమవారం ఉదయం దాడి జరిగింది. కొంతమంది ఇంటి గేటు దూకి, కార్లను ధ్వంసం చేశారు. ఎన్నికల్లో ఉపయోగించే ప్రచార వాహనం, సుమో వాహనాలు ధ్వంసం చేశారు. ఆలపాటి నరసింహమూర్తి మాట్లాడుతూ అగ్రకులానికి చెందిన కొంతమంది గ్రామంలోని చింతలచెరువు, సమీపంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన శ్మశాన వాటిక ఆక్రమణల నేపథ్యంలో గొడవలు జరుగుతున్నాయన్నారు. శ్మశాన వాటిక స్థలం ఆక్రమణ విషయమై ఇరువర్గాలు కొద్దిరోజులుగా ఘర్షణ పడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం చెరువు ఆక్రమించుకున్న అగ్రకులాలకు చెందిన కొంతమంది ఎస్సీ వర్గానికి చెందిన వారిపై దాడికి వెళ్లారని, దాడి విషయం ముందే తెలుసుకున్న ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారిపోగా, ఆగ్రహంతో ఉన్న అగ్రకుల వైసీపీ వర్గీయులు కత్తులు, రాడ్లతో తన ఇంటి గేట్లు దూకి రెండు కార్లను ధ్వంసం చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పోద్బలంతో వైసీపీ నాయకులు దాడికి తెగబడ్డారని ఆయన ఆరోపించారు. దీనిపై పెదవేగి పోలీసులకు ఫిర్యాదు చేశామని నరసింహమూర్తి తెలిపారు.

గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ పికెట్‌ను ఏర్పాటు చేశామని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. స్థానిక పోలీస్ సిబ్బందితోపాటు 20మంది స్పెషల్ పార్టీ పోలీసులతో పికెట్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు.

రెండు మద్యం దుకాణాల్లో చోరీ

ఆకివీడు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆకివీడులో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. శనివారం అర్ధరాత్రి ఐదు దొంగతనాలతో పాటు రెండు మద్యం దుకాణాల్లో కూడా దొంగతనం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మద్యం దుకాణాలు తెరవలేదు. సోమవారం దుకాణం తాళాలు పగులకొట్టి ఉన్నాయి. గుమ్ములూరు సెంటర్ దుబాయి వైన్స్‌లో రూ. 5వేలు, మినీ బైపాస్ రోడ్‌లోని ఆనంద వైన్స్‌లో రూ.9వేలు, ఐదు మద్యం సీసాలు అపహరించినట్లు గుమస్తాలు చెబుతున్నారు. సీసీ కెమెరాల్లో నగదు దొంగతనం, మద్యం సీసాలు వైపు చూస్తున్న దృశ్యాలున్నాయి. ముఖంగా కనబడకుండా జాగ్రత్త పడ్డాడు. గుమస్తా ఫిర్యాదుతో విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఫిబ్రవరి 1 నుంచి ఇళ్లకు గృహ ప్రవేశాలు : కలెక్టర్

ఏలూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పూర్తయిన ఇళ్లల్లో ఫిబ్రవరి 1 నుంచి ఆరు వేల ఇళ్లల్లో గృహ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. కలెక్టర్ బంగ్లా నుంచి సోమవారం గృహనిర్మాణశాఖ అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇళ్లల్లో ఫిబ్రవరి 1 నుంచి గృహ ప్రవేశాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా ఇళ్ల లబ్ధిదారులకు తాళం చెవులు అందించే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. మార్చి నెలాఖరు నాటికి ఈ సంఖ్య 7వేలకు చేరేలా కార్యాచరణ ఉండాలన్నారు. హౌసింగ్ పీడీ జీవీ సత్యనారాయణ, ఈఈ, డీఈలు పాల్గొన్నారు.

నూతన సంఘం ఎన్నిక

ఏలూరు రూరల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : దిఫొటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏలూరు నూతనశాఖ కార్యవర్గ ఎన్నిక సోమవారం రామచంద్రరావుపేటలో జరిగింది. అధ్యక్షుడిగా మద్దాలశేఖర్, కార్యదర్శిగా ఎస్.ఎస్.డి ప్రసాద్, కోశాధికారిగా ఎం.కృష్ణకిషోర్ తదితర కార్యవర్గ సభ్యులు ఎన్నిక అయ్యారు. వీరికి సభ్యులు అభినందనలు తెలిపారు.

కురుమ సంఘం ఎన్నిక

పెదపాడు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : కురుమ సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికను పెదపాడు మండలం కొత్తూరులో సోమవారం నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షులుగా దన్నె ఆశోక్‌కుమార్, సెక్రటరీగా సిహెచ్ కృష్ణ, ట్రెజరర్‌గా గోపాల సత్యనారాయణతో పాటుగా సభ్యుల ఎన్నిక, ప్రమాణ స్వీకారం జరిగింది.



కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే చంటి



జంగారెడ్డిగూడెంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



లింగపాలెంలో సాయి మందిరం వద్ద నాయకుల సంబరాలు

కూటమి పునాదికి యువగళమే కారణం

బుట్టాయగూడెం, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి రెండేళ్లు పూర్తయ్యాయని ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం నుంచి చేపట్టిన పాదయాత్ర ప్రారంభమైనట్టు తెలిపారు. డిసెంబరు 20న విజయనగరం జిల్లా బోగాపురం మండలం పోలిపల్లి వద్ద పాదయాత్రను లోకేష్ ముగించినట్టు తెలిపారు.

జంగారెడ్డి గూడెంలో కేక్ కటింగ్...

ఏలూరు :యువగళం పాదయాత్రలో తెలుసుకున్న ప్రజా సమస్యలపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారని టీడీపీ జంగారెడ్డి గూడెం పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ పేర్కొన్నారు. యువ గళం పాదయాత్ర ప్రారంభించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం టీడీపీ పట్టణ కార్యాలయంలో రావూరి కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిమి సత్తిపండు, పెనుమర్తి రామకుమార్, నంబూరి రామచంద్రరాజు, మహంకాళి రామ్మోహనరావు, గుమ్మడి ప్రసాద్, అల్లూరి రామకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బడేటి క్యాంపు కార్యాలయంలో

ఏలూరు టూటౌన్ : కూటమి ప్రభుత్వానాకి లోకేశ్ యువగళం పాదయాత్రతో పునాది వేశారని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చంటి సోమవారం మాట్లాడుతూ టీడీపీ క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నప్పుడు యువనేత లోకేశ్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని పాదయాత్ర చేపట్టారని అన్నారు. యువగళం పాదయాత్ర చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కేకును కట్ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, చోడే వెంకటరత్నం, పెద్దిబోయిన శివప్రసాద్, వందనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సొంగా ఆధ్వర్యంలో

చింతలపూడి : మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభించి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో చింతలపూడి బోసుబొమ్మ సెంటర్‌లో కేక్‌కట్ చేసి అభినందనలు తెలిపారు.

విపక్షాలను ఎదుర్కొంటూ సాగిన యాత్ర...

పోలవరం : వైసీపీ పాలనపై సమర శంఖం పూరించి రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పింది మంత్రి లోకేశ్ బాబు పాదయాత్రే అని ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. సోమవారం లోకేశ్ బాబు పాదయాత్ర చేసి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షం పన్నాగాలను తిప్పికొడుతూ పాదయాత్రను విజయవంతంగా ముగించిన ఘనత లోకేశ్‌కే దక్కిందన్నారు.

ధర్మాజీగూడెంలో పూజలు...

లింగపాలెం : సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడంతో పాటు యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి కావడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు కూటమి నేతలు అన్నారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో సాయిబాబా ఆలయంలో టీడీపీ మండలాధ్యక్షుడు గరిమళ్ల చలపతిరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో గారపాటి బుజ్జయ్య, మోరంపూడి మల్లికార్జునరావు, పాతూరి శ్రీనివాసరావు, మోరంపూడి ప్రసాద్, సిహెచ్ రామ్మోహన్‌రావు, వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఏలూరు : యువగళం రాష్ట్ర ప్రజల్లో చైతన్య దీపిక ను వెలిగించిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేఖ అన్నారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం జంగారెడ్డి గూడెం మండలంలోని వేగవరంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆలపాటి రాము ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

చెరగని ముద్ర వేసిన యువగళం...

భీమడోలు : ఏపీ రాజకీయ చరిత్రలో యువగళం చరగని ముద్ర అని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, గన్ని వీరాంజనేయులు అన్నారు. యువగళం పాదయాత్ర మొదలై రెండు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భీమడోలు గన్ని క్యాంపు కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కేక్‌కట్ చేసి సంబరాలు జరిపారు. పార్టీ నేతలు, శేణులు లోకేశ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

నగరంలో పారిశుధ్యం నిర్వహణకు స్పెషల్ డ్రైవ్



ఏ.భాను ప్రతాప్, కమిషనర్, ఏలూరు నగర పాలక సంస్థ

- **నగరంలోని రోడ్లపై గోతులు పూడ్చడానికి తీసుకున్న చర్యలేంటి?**

జవాబు : నగరంలోని రోడ్లపై 862 గుంతలను గుర్తించారు. ఇప్పటికే 722 గుంతల రోడ్లను పూడ్చాం. ఈ గుంతల కోసం రూ.40లక్షలు కేటాయించాం.

- **నగరం ఆహ్లాదకరంగా ఉండటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?**

జవాబు : నగరంలో అశోక్‌నగర్, తంగెళ్ళమూడి, జూట్‌మిల్లు సెంటర్ వద్ద మూడు వాటర్ ఫౌంటేన్లు నిర్మించాం. సాయంత్రం పూట ప్రజలు సేదతీరేందుకు ఉపయోగకరంగా ఉంటున్నాయి.

- **పారిశుధ్యం నిర్వహణకు తీసుకున్న చర్యలేంటి?**

జవాబు : నగరంలో పారిశుధ్యం నిర్వహణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాం. ఎక్కడా చెత్త లేకుండా ఎప్పటికప్పుడు ఎత్తివేసి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నాం.

- **రోజుకు ఎన్ని టన్నుల చెత్త తయారవుతోంది?**

జవాబు : ప్రతి రోజు 103 మెట్రిక్ టన్నుల చెత్త తయారవుతోంది. దీనిలో తడి, పొడి చెత్త వేరుచేసి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నాం.

- **దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?**

జవాబు : దోమల నివారణకు రాత్రిపూట ఫాగింగ్ చేస్తూ నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా పెరగకుండా ఆయిల్‌బాల్స్ వేస్తూ, ప్రతి రోజు డ్రైన్లు శుభ్రం చేస్తున్నాం.

- **వీధికుక్కల నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు ?**

జవాబు : నగరంలో 1850 వీధి కుక్కలను గుర్తించాం. స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం. వారు వీధి కుక్కలను పట్టుకెళ్ళి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నాం.

- ఏలూరు టూటౌన్

పేదలకు వరం సీఎం సహాయ నిధి : ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల, జనవరి 27(ఆంధ్రజ్యోతి):పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. మారంపల్లి గ్రామంలోని అర్హులకు సీఎం సహాయనిధి చెక్కులను పార్టీ మండలాధ్యక్షుడు లంకా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెంకట్రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పోలిన శ్రీను, రేగంటి రాంబాబు, పి.వంశీ, నాదెళ్ల వెంకటేశ్వరరావు, పి.సహృదయ్ పాల్గొన్నారు.

రేపు పీసా కమిటీ ఎన్నికలు

జీలుగుమిల్లి, జనవరి 27 :(ఆంధ్రజ్యోతి) : మండలంలో నిర్వహించాల్సిన పీసా(పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ షెడ్యూల్ యాక్ట్) కమిటీ ఎన్నికలు కొద్ది రోజులుగా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పీసా ఉపాధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు 29వ తేదీన జరగనున్నా యని ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి తెలిపారు. ఉదయం అధికారుల ఆధ్వర్యంలో జిల్లేళ్లగూడెం, గోపాలపురం, పి.చీమలవారిగూడెం, టి.గంగన్న గూడెం, దిబ్బగూడెం, స్వర్ణవారి గూడెం, పాములవారి గూడెం గ్రామాల్లో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

పాతూరులో పశు వైద్య శిబిరం

కామవరపుకోట, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాతూరు గ్రామంలో సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని పశు వైద్యాధికారి వట్టి ఆదిత్య కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతులకు దూడల్లో ఏలిక పాముల నిర్మూలన, ఆవశ్యకతతో పాటు కోళ్ళకు సంబంధించిన వ్యాధుల నివారణలో మెళకువల గురించి తెలిపారు.

అక్రమ అరెస్టులు ఆపండి : కేవీపీఎస్

బుట్టాయగూడెం, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎ.మాల్యాద్రి, రాష్ట్ర కమిటీ సభ్యుడు నటరాజ్‌లను అక్రమంగా అరెస్టు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ముప్పినవారి గూడెంలో డా.బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం వద్ద సంఘ నాయకులు ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ విజయవాడలోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు వెళుతున్న నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.సోమరాజు, విజయ్, విక్రం శివ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ సమాధుల తోటలో అక్రమాలపై ఫిర్యాదు

ఏలూరు టూటౌన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): తంగెళ్లమూడి క్రైస్తవ సమాధుల తోటలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని స్పందనలో స్థానికులు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సమాధుల తోట నిర్వహణా బాధ్యతలు అప్పగించడంతో ఆక్రమణలు జరుగుతున్నాయని, అందుకే క్రైస్తవులకు అప్పజెప్పాలని పట్టుబట్టారు. అలాగే సమాధులు తవ్వడానికి అధిక రేట్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తమ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

నిడమర్రు జనవరి 27(ఆంధ్రజ్యోతి) : పాఠశాలల అభివృద్ధి ప్రణాళికలను ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిబద్ధతతో పూర్తిచేసి అవగాహన కలిగి ఉండాలని నిడమర్రు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు సూచించారు. సోమవారం నిడమర్రు మండల వనరుల కేంద్రంలో మండలంలోని 34 ప్రాథమిక పాఠశాలలు, 7 ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, ఆవాస ప్రాంత ప్రణాళికల గురించి చర్చించి అనంతరం పదవ తరగతి విద్యాభివృద్ధి గురించి సమీక్షించారు.

ఇంటర్ అనంతర కోర్సులపై అవగాహన

ఏలూరు అర్బన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ అనంతరం వివిధ కోర్సులను ఎంచుకునే విషయమై సోమవారం స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ఆడిటోరియంలో విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్ సదస్సు చేపట్టారు. అందుబాటులో ఉన్న సైన్స్ ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సుల గురించి ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ వివరించగా బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, ఎంఈసీ విద్య, ఉద్యోగావకాశాలపై అధ్యాపకురాలు మాధవీరాణి తెలియజేశారు.

సీఆర్ఆర్‌లో అతిథి ఉపన్యాసం

ఏలూరు అర్బన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : బేసిక్ ఎలక్ట్రానిక్స్, సూపర్ కండక్టివిటీ ఉపయోగాలు అనే అంశంపై సోమవారం స్థానిక సీఆర్ఆర్ పీజీ కళాశాల ఫిజిక్స్ విభాగంలో అతిథి ఉపన్యాస కార్యక్రమం జరిగింది. నన్నయ విశ్వవిద్యాలయం ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరికరాలైన రోబోలు, కృత్రిమ మేథస్సు మన దైనందిన జీవితంలో ఒక ముఖ్య భాగమని పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో దాదాపు ధ్వనివేగంతో సమానంగా ప్రయాణించే హైపర్ లూప్ సాంకేతికత అభివృద్ధి చెంది రైలు ప్రయాణాలు అత్యంత వేగంగా జరగడానికి దోహదపడతాయని వివరించారు.

టీఎన్‌యూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నారాయణ

ఏలూరు అర్బన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం(టీఎన్‌యూఎస్)జిల్లా ఉపాధ్యక్షుడిగా ఇశ్రావత్ నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం సంఘ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు మన్నం శ్రీనివాస్, నందిగం శర్వాణి వేర్వేరుగా ప్రకటనలు విడుదలచేసారు. ద్వారకా తిరుమల జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈ పదవిలో రెండేళ్లపాటు ఉంటారని సంఘ గౌరవాధ్యక్షుడు నెరుసు రాంబాబు తెలిపారు.

'కొల్లేరును ధ్వంసం చేస్తే ఎలా బతికాలి'

ఏలూరు రూరల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): కొల్లేరుపై సుప్రీమ్‌కోర్టు తీర్పు నేపథ్యంలో కొల్లేరులో నివసిస్తున్న దళితులు, అన్నివర్గాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొల్లేరు ధ్వంసం చేస్తే అక్కడ ప్రజలు ఎలా బతికేదంటూ ఆవేదన చెందుతున్నారు. ఈ నిమిత్తం సోమవారం స్థానిక జాబిల్లా అతిథి గృహంలో సంస్థ ఆధ్వర్యంలో కొల్లేరు గ్రామాల ఎస్సీ ఫిషర్‌మెన్ సొసైటీలు, రైతులతో సమావేశం నిర్వహించారు. సంస్థ చైర్మన్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి చాగంటి సంజీవ్, ప్రధాన కార్యదర్శి పళ్లెం ప్రసాద్, వర్కింగ్ అధ్యక్షుడు బొడ్డు నోయల్ తదితరులు సమస్యలపై చర్చించారు.

న్యాయం చేయాలంటూ డీఎస్పీ ఎదుట మొర

ఏలూరు క్రైం, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : ప్రజాభిప్రాయం లేకుండా కేవలం ఒకే కుటుంబానికి చెందిన 18 మంది గ్రామస్తులను శాసిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారంటూ ఆ గ్రామస్తులు జిల్లా అధికారులను ఆశ్రయించారు. తమకు న్యాయం చేయండంటూ ఆందోళన చేపట్టారు. భీమడోలు మండలం చెట్టున్నపాడు గ్రామానికి చెందిన 630మందికి 164 ఎకరాల చేపల చెరువులున్నాయి. వీటిని వేరేవారికి లీజులకిస్తూ ఆ సొమ్ములు వీరంతా పంచుకుంటున్నారు. 2013 చేపల చెరువుల వివాదంతో గ్రామంలో కొట్లాటలు జరిగి ఆ గ్రామానికి చెందిన దేవదాసు లలిత్, బొంతు జయరాజు, నేతల రంగారావులు హత్యకు గురయ్యారు. అప్పటి నుంచి ఆగ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడింది. ఇదే అదునుగా ఓ కుటుంబానికి చెందిన 18మంది పెద్దలుగా వ్యవహరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. మృతుల కుటుంబాలు సైతం గ్రామ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కలిసికట్టుగా జీవించడానికే ఉన్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ వారి సమస్య తెలుసుకుని రెవెన్యూ శాఖ సహకారంతో గ్రామంలోకి వచ్చి విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాధితుల తరఫున దేవదాసు శ్రీను, దేవదాసు రాజ్‌కుమార్, బొంతు జయమణి పలువురు నాయకత్వం వహించారు.



గ్రామస్థుల సమస్య తెలుసుకుంటున్న డీఎస్పీ

సిద్ధార్థ విద్యార్థులకు బహుమతులు

ఏలూరు అర్బన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : ఇటీవల జరిగిన హేలాపురి బాలోత్సవ్, 'అపుస్మా' ఏలూరు జోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో పతకాలు సాధించిన సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ స్కూలు విద్యార్థులకు అభినందన సభ సోమవారం స్కూల్ ఆవరణలో జరిగింది. సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కోనేరు సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోనేరు సిద్ధార్థ మాట్లాడుతూ బాలోత్సవ్‌లో 14విభాగాల్లో తమ స్కూలు విద్యార్థులు పతకాలు సాధించారని వివరించారు. ఏపీ ప్రైవేటు అన్‌ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ స్కూల్స్ (అపుస్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో అనేక విభాగాల్లో సిద్ధార్థ విద్యార్థులు విజేతలుగా నిలిచారని ఆయన తెలిపారు.

డాక్టరేట్ పొందిన శ్రీనివాస్‌కు సత్కారం

ఏలూరు అర్బన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్‌లో గౌరవ డాక్టరేట్‌ను పొందిన నారాయణపురం ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.శ్రీనివాస్‌ను సోమవారం స్థానిక శరవణ జూనియర్ కళాశాలలో సత్కరించారు. జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి బి.ప్రభాకరరావు మాట్లాడుతూ గత 24ఏళ్ళగా ఇంటర్‌విద్యలో విశిష్టసేవలందించిన శ్రీనివాస్ డాక్టరేట్‌కు అర్హుడేనని పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ జి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎం.పేర్రాజు, శ్యాంకుమార్, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.



కోమలి కార్తీక్‌ను అభినందిస్తున్న కలెక్టర్

వెయిట్ లిఫ్టర్ కార్తీక్‌కు అభినందన

ఏలూరు రూరల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): వివిధ రాష్ట్రాల్లో జరిగిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చిన అంబళ్ళ కోమల్ కార్తీక్ ను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్‌లో పాల్గొని పతకాలు పొందిన కోమలికార్తీక్ సోమవారం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. గత ఏడాది డిసెంబర్‌లో హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన జూనియర్ నేషనల్ ఛాంపియన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 310 కేజీల విభాగంలో జాతీయ రికార్డు సాధించాడు. అంతర్జాతీయ స్థాయిలో కోమల్ కార్తీక్ మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అభినందన కార్యక్రమంలో డీఎస్‌ఏ చీఫ్ కోచ్ రమేష్, దీన్‌షాబాబు, బడేటి వెంకటరామయ్య కలిసిన వారిలో ఉన్నారు.

చింతలపూడిలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చింతలపూడి, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : చింతలపూడి ప్రభుత్వ హైస్కూల్లో 1968-69లో చదివిన ఎస్ఎస్ఎల్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం సమావేశమయ్యారు. వీరంతా జిల్లాలు, రాష్ట్రాలు దాటి వచ్చారు. ఆనాటి జ్ఞాపకాలు, ముచ్చట్లు, పలకరింపులు, గురువులతో ఎలా వ్యవహరించేవారు, పరిచయాలు, ఎవరెవరు ఎక్కడెక్కడ ఏం చేస్తున్నారనే విషయాలు మాట్లాడుకున్నారు. అధ్యక్షులుగా కురిశెట్టి తిలక్, కార్యదర్శిగా సర్వేశ్వర రావులను ఎన్నుకున్నారు. సోమవారం నాటి కార్యక్ర మానికి స్థానికులు ఎన్.ప్రసూనాంబ, జి.వెంకటేశ్వర రావు, ఎం.డి.ఆలీ, శ్రీరామచంద్రుడు, నాగేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



సమావేశమైన పూర్వ విద్యార్థులు

పెదవేగి జేఎన్వీలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు

పెదవేగి, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : రహదారి ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జంగారెడ్డి గూడెం ఆర్డీవో మదనీ అన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయం(జేఎన్వీ)లో రవాణాశాఖ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మదనీ మాట్లాడుతూ రహదారిపై ప్రయాణించే సమయంలో భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. వాహనదారులు హెల్మెట్‌ను, కారు ప్రయాణికులు సీటు బెల్టు ధరించాలని ఆయన సూచించారు. నిబంధనలు ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని ఆయన తెలిపారు.



సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీవో మదనీ

కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఏలూరు రూరల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన సోమవారం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు అనుమతి ఉన్నచోట ల్యాబ్ పరికరాలు ఉంచాలని, ల్యాబ్‌లేని కళాశాలల్లో అనుమతి లేని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ పెరిగిందని వాటిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.



ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ప్రజాశ్రేయస్సే కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే

ఏలూరు టూటౌన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ప్రజాశ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వదిలేసిన అనేక సమస్యలను తాము పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. ఫిర్యాదుల స్వీకరణలో చల్లా సత్యవరప్రసాద్, బెల్లంకొండ కిషోర్, వందనాల శ్రీనివాస్, అమరావతి అశోక్, పాల్గొన్నారు.

ఆదివాసీ టీచర్ క్యాలెండర్ ఆవిష్కరణ

కుక్కునూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ టీచర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులంతా ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవాని, కారం దారయ్య, సీతారామయ్య, ఎస్.వెంకట నారాయణ పాల్గొన్నారు.

సారా కేసులో 19 మంది బైండోవర్

కుక్కునూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : కుక్కునూరు మండలంలో సారా అమ్మకాలు, తయారీ కేసుల్లో పట్టుబడిన 19మందిని సోమవారం తహసీల్దార్ రమేష్‌బాబు ఎదుట బైండోవర్ చేసినట్టు ఎక్సైజ్ సీఐ శ్రీనుబాబు తెలిపారు. జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఎవరైనా మద్యం అక్రమంగా నిల్వ చేస్తే సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ శాఖ కోరింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జీ.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నారాయణపురంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్

ఉంగుటూరు/నిడమర్రు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ ఔన్నత్యం ప్రతి పౌరుడు గుర్తించాలని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్ అన్నారు. సోమవారం నారాయణపురంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి పెన్మత్స రామచంద్ర రాజు ఆధ్వర్యంలో సుమారు 30 మంది కార్యకర్తలు బీజేపీలో చేరారు. అనంతరం కార్యకర్తలతో కలిసి బీజేపీ నాయకులు బైక్ ర్యాలీగా నారాయణపురం నుంచి పెదనింద్రకొలను గాంధీ భవన్ సందర్శించారు. గాంధీ భవన్‌ను నిర్మించిన మూర్తిరాజు ఆశయాల గురించి శరణాల మాలతీరాణి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇంటి ఉదయ భాస్కర్, ఉప సర్పంచ్ రుద్రరాజు కొండయ్య, బొల్లిన కిషోర్, నగరపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులతో మరింత బాధ్యత

జంగారెడ్డి గూడెం, జనవరి 27(ఆంధ్రజ్యోతి) :ఉత్తమ అవార్డులు ఉద్యోగ బాధ్యతను మరింత పెంచుతాయని జంగారెడ్డి గూడెం విద్యుత్ శాఖ ఏడీఈ యు.సుబ్బారావు అన్నారు. ఉత్తమ సేవలకు గాను రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టరు చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ మూర్తి ఆధ్వర్యంలో సోమవారం ఏడీఈ సుబ్బారావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మ్యాన్‌లు ఎం.రాము, సిహెచ్.శ్యాంబాబు, ఎ.మనోహర్, జెఎల్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరు నెలల్లోనే పురోగమనం : ఎమ్మెల్యే చింతమనేని

పెదవేగి, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రం ఉజ్వల భవిష్యత్‌కు రెండేళ్ళనాడు యువగళం పాదయాత్రతో పునాది పడిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో రెండేళ్ళనాడు నారా లోకేశ్ యువగళం పాదయాత్ర చేపట్టి, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని, అదే స్ఫూర్తితో తదుపరి ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంచినేని శ్రీనివాసరావు, గుత్తా అనిల్, పామర్తి భూషణం తదితరులు పాల్గొన్నారు.

29న విభిన్న ప్రతిభావంతుల కోసం జాబ్ మేళా

ఏలూరు రూరల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 29న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధిశాఖ సంయుక్తంగా విభిన్న ప్రతిభావంతుల కోసం జాబ్‌మేళా చేపట్టారు. వివిధ ప్రైవేట్, కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్లూరి సీతారామ రాజు స్టేడియం వెనుక ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు డి.ఆర్.డి.ఏ పి.డి ఆర్.విజయ్‌రాజు తెలిపారు.

తువ్వచిలుకరాయుడుపాలెం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

లింగపాలెం,జనవరి27 (ఆంధ్రజ్యోతి): తువ్వచిలుకరాయుడు పాలెం సర్పంచ్ చెక్ పవర్‌ను నిలిపివేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్టు మండల విస్తరణాధికారి రత్న కుమార్ తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి సర్పంచ్ పి.శోభారాణి, అప్పటి పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ 15 ఆర్థిక సంఘ నిధులు దుర్వినియోగం చేశారని, సర్పంచ్ తన ఏకపక్ష నిర్ణయాలతో పంచాయతీ సొమ్మును పక్కదారి పట్టించారని వార్డు సభ్యులు, గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ విస్తరణాధికారి రత్నకుమార్ విచారణ చేసి రూ.7లక్షల 89వేల 265 నిధులు దుర్వినియోగమైనట్టు ఉన్నతాధికారులకు నివేదించారు.ఈ విషయమై సర్పంచ్‌కు, అప్పటి పంచాయతీ కార్య దర్శిలకు షోకాజ్ నోటీసులు పంపారు. వారినుంచి సంతృప్తికర సమాధానం రాకపోవడంతో జిల్లా ఉన్నతాధికారులు సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేసి అప్పటి పంచాయతీ కార్యదర్శిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు పంచాయతీ రాజ్‌శాఖ కమిషనర్‌కు, ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్టు ఆయన తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ద్వారకాతిరుమల, జనవరి 27(ఆంధ్రజ్యోతి): శ్రామికవర్గం ఉన్నంతకాలం కమ్యూనిజం సజీవంగా ఉంటుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపురంలో సోమవారం సీపీఐ నూతన శాఖ సమావేశం ఆ శాఖ నూతన గ్రామ కార్యదర్శి యడ్లపల్లి రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు బండి వెంకటేశ్వరావు సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిమ్మాపురంలోని పేదలకు మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు చెల్లించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో గొలిమే బాల ఏసు, పెండ్లి భూషణం, తదితరులు పాల్గొన్నారు.



రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

నేత్రపర్వంగా రుద్రాభిషేకం

ద్వారకాతిరుమల, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : క్షేత్రపాలకుడైన శివదేవుని ఆలయంలో సోమవారం ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా జరిగింది. లోక కల్యాణార్థం మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివయ్యకు అర్చకులు, పండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ రుద్రాభిషేకాన్ని జరిపారు.

నేడు ప్రజా ప్రతినిధులకు శిక్షణ

జీలుగుమిల్లి, జనవరి 27:(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల అభివృద్ధి వార్షిక ప్రణాళిక ఏర్పాటుకు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ శిక్షణ శిబిరం ఉంటుందన్నారు.

సీఆర్ఆర్ సెమిస్టర్ ఫలితాల విడుదల

ఏలూరుఅర్బన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): స్థానిక సీఆర్ఆర్ అటానమస్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విష్ణుమోహన్, ప్రిన్సిపాల్ రామరాజు సోమవారం విడుదల చేశారు. రీవాల్యుయేషన్ కోసం ఫిబ్రవరి 5 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.



నూజివీడు చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిన కుక్కల, గుర్రాల గేట్లు

జమిందారుల గడ్డ నూజివీడు..

మధుర రసాల మామిడికి పేరు - సహజ వనరులతో అభివృద్ధి వైపు అడుగులు

(నూజివీడు)

నూజివీడు పేరుచెప్తే మధుర రసాల మామిడి గుర్తుకు వస్తుంది. అంతేకాదు.. పౌరుషాల జమిందారీ గడ్డ నూజివీడు. మేకావారి సంస్థానంగా దాదాపు 14 పరిగణాలకు రాజధానిగా ఉన్న ఈ నూజివీడు పట్టణం ఎంతోమంది మహామహులకు జన్మభూమి. నూజివీడు జమిందారుగా, నూజివీడును విద్యలవాడగా తీర్చిదిద్దిన ఎమ్మార్ అప్పారావు, నూజివీడు నియోజకవర్గానికి తొలి శాసనసభ్యుడిగా ఎంపికై, సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. దీంతో పాటు ఆంధ్రా యూని వర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా రెండు పర్యాయాలు పనిచేసిన ఆయన నూజివీడు కేంద్రంగా యూనివర్శిటీ పీజీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మార్ అప్పారావు శిష్యులైన పాలడుగు వెంకట్రావు రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేశారు.కోటగిరి శిష్యుడిగా రాజకీయాల్లో అరంగేట్రం చేసిన మేకా వెంకటప్రతాప్ అప్పారావు తెలుగుదేశం పార్టీలో విభేదించి మూడు పర్యాయాలు కాంగ్రెస్, వైసీపీల నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. తాజాగా పాలడుగు వెంకట్రావు శిష్యుడిగా ఉన్న కొలుసు పార్థసారథి, నూజివీడు శాసనసభ్యుడిగా 2024లో ఎన్నికై ప్రస్తుతం రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ, గృహ నిర్మాణశాఖ మంత్రిగా ఉన్నారు. నూజివీడు శాసనసభకు సంబంధించి మొత్తం ఐదుగురు శాసనసభ్యులుగా ఎన్నిక కాగా వీరిలో ముగ్గురికి మంత్రిపదవులు లభించడం విశేషం.

మరెంతో భవిష్యత్...

నూజివీడు నాటి అవసరాలకు అనుగుణంగా ఒక గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలోనే ఇక్కడ పక్కా రహదారులతో పాటు డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేశారు. దాదాపు 400 సంవత్సరాల చరిత్రగల నూజి వీడు స్వాతంత్ర్యం అనంతరం 1983 వరకు పంచాయతీగా ఉండగా, తదనంతరం మున్సిపాల్టీగా రూపాం తరం చెందింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో నవ్యాంధ్ర రాజధానుల జాబితాలో నూజివీడు పేరు అగ్రభాగంలో నిలిచింది. కూటమి ప్రభుత్వంలో శాసనసభ్యునిగా ఎన్నికై, మంత్రి పదవిని దక్కిం చుకున్న కొలుసు పార్థసారథి, నూజివీడు పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు, రింగ్ రోడ్డు, మ్యాంగో మార్కెట్ ఏర్పాటు వంటి హామీలను ఇవ్వడంతో నూజివీడు భవిష్యత్ ఆశాజనకంగా ఉంది. దీంతోపాటు నూజివీడు పరిసర ప్రాంతాల్లో సహజవనరులు విస్తారంగా ఉండటం, ప్రధానంగా నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి, ముసునూరు మండలాల్లో బొగ్గగనులు , ఈ ప్రాంతం నుంచి చింతలపూడి ఎత్తిపోతల, పోలవరం కాలువల ప్రవాహం సాగుతుండటంతో వ్యవసాయం సస్యశ్యామలమయ్యే పరిస్థితి ఉంది.

కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

కలిదిండి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): గుర్వా యి పాలెం - పెదలంక కాల్వ పూడికతీత పను లను నీటి సంఘం అధ్యక్షుడు మంతెన సుబ్బ రాజుతో కలసి డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వర రావు సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎక్స్‌కవేటర్‌తో కాల్వలో గుర్రపు డెక్క, తూడు, ఆక్రమణలను తొలగిస్తున్నా మన్నారు. కాల్వ వెంబడి 15 కిలోమీటర్ల చెత్తకు ప్పలను తొలగించి కాల్వను శుభ్రపరుస్తామని రైతులు సహకరించాలన్నారు. డీసీ మాజీ చైర్మ న్ సారిక వెంకటేశ్వరరావు, ఎత్తిపోతల కమిటీ చైర్మన్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సారథి

అభివృద్ధివైపే కూటమి :మంత్రి

నూజివీడు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): వ్యవ సాయ, పారిశ్రామిక విద్యా రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు. నూజివీడు టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడునెలల్లోనే 5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా 40 వేల ఉద్యోగాల కల్పన కల సాకారమైందన్నారు. నూజివీడు నియోజకవర్గం పక్కనే ఉన్న మల్లవల్లి పారిశ్రామిక వాడలో అశోక్‌లైల్యాండ్ వంటి ఎన్నో సంస్థలు పెట్టుబడులు పెట్టి తుది దశలో ఉందన్నారు. టీడీపీ యువనేత లోకేశ్ యువగళం పాదయాత్ర పూర్తయి నేటికి రెండు సంవత్సరాలు పూర్తయిందని ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకున్నారన్నారు. పవన్ 13 వేల గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహించి 4వేల కి.మీ రహదారులు నిర్మిస్తున్నారన్నారు.

వైస్ చైర్మన్ ఎన్నికకు వచ్చే నెల 3న నోటిఫికేషన్

నూజివీడు టౌన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ప్రతి మున్సి పాల్టీలో ఇద్దరు వైస్ చైర్మన్‌లు ఉండేలా గత వైసీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నూజివీడు మున్సిపాల్టీలో వైస్ చైర్మన్‌లుగా పగడాల సత్యనారాయణ, వెంకటేశ్వరరావులు బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్నికలకు ముందు మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా ఉన్న పగడాల సత్య నారాయణ తన పదవికి రాజీనామా చేయ డంతో వైస్‌చైర్మన్ ఎన్నిక చేయాల్సి ఉంది.


చాట్రాయిలో టెన్త్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో

టెన్త్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

చాట్రాయి, జనవరి 27(ఆంధ్రజ్యోతి): డెమెక్ర టిక్ పీఆర్టీయు (ఉపాధ్యాయ సంఘం)ప్రచురిం చిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను సోమ వారం చాట్రాయిలో ఎంఈవో బ్రహ్మాచారి ఆవిష్క రించారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీ ర్ణులు కావాలనే ఉద్దేశంతో నిపుణులతో స్టడీ మెటీ రియల్ తయారు చేయించామని మండలం లోని అన్ని జడ్పీ హైస్కూళ్లకి 3 సెట్లు చొప్పున ఉచితంగా అందజేస్తామని సంఘం రాష్ట్ర కార్య దర్శి ఆర్.నాగేశ్వరరావు చెప్పారు. చాట్రాయి, చిన్నం పేట, సి.గుడిపాడు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంలు డి.కృష్ణయ్య, వెదుళ్ళ వెంకటేశ్వరరావు, తేరా రామా రావు, సంఘం మండల నాయకులు శ్రీనివాస రావు, భారతి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారయత్నం.. నిందితుడికి మూడేళ్ల జైలు

ఆగిరిపల్లి, జనవరి 27(ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ మచిలీపట్నం ఫోక్సో కోర్టు న్యాయమూర్తి గాజుల వెంకటేశ్వర్లు సోమవారం తీర్పును వెలువరించారు. 2020 ఆగస్టు పదో తేదీన ఆగిరిపల్లి మండలం కృష్ణవరంలో ఓ బాలికను అదే గ్రామానికి చెందిన యాదల కిశోర్ మామిడి తోటలో తీసుకెళ్లి అత్యాచారానికి ప్రయత్నించాడు. బాలిక కేకలు వేయడంతో నిందితుడు పారిపోయాడు. ఈ ఘటనపై ఆగిరిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో వాదనలు విన్న న్యాయమూర్తి నిందితుడికి మూడేళ్ల జైలు, పది వేలు జరిమానా విధించారు. బాధితురాలికి రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా న్యాయమూర్తి ఆదేశాలు ఇచ్చారు.

‘సహకార ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు’

ముదినేపల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సహకార బ్యాంక్ (ఆప్కాబ్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనాథ్ రెడ్డి హామీ ఇచ్చారని ఏపీపీఏసీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురామ్ తెలిపారు. విజయవాడలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయనను కలసి వినతి పత్రం అందజేశామన్నారు. అఖిల భారత బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కెవిఎస్.రవికుమార్‌తో పాటు అసోసియేషన్ నాయకులు మొవ్వ వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, గోపిరెడ్డి, రమేష్ ఎండీని కలిసినట్టు తెలిపారు.


ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్ రెడ్డిని కలసిన పీఏసీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

లోకేశ్‌కు నేతల శుభాకాంక్షలు

కైకలూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): నారా లోకేశ్ యువగళం పాదయాత్ర చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కైకలూరులో కేక్ కట్ చేసి టీడీపీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కైకలూరు కోరుకొల్లు రోడ్డు సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. టీడీపీ నియోజవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పీజెఎస్ మాల్యాద్రి, టీడీపీ కోకన్వీనర్ తేరా రమేష్‌బాబు, జిల్లా పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కెకె బాబు, నీటిసంఘం అధ్యక్షుడు గంగుల ఏసురాజు, టీడీపీ నాయకులు వీరాబత్తిన సుధా, డోకల శ్రీను, లక్కింశెట్టి మోహన్, వేముపల్లి కారుణ్య, బంకపల్లి భాస్క రరావు, వేల్పూరి చంద్ర, దొడ్డాకుల నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో స్వీట్ల పంపిణీ..

కలిదిండి : వైసీపీ అరాచక పాలనపై సమరశంఖం పూరించి నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్రకు రెండేళ్లు పూర్తయిన సంద ర్భంగా సోమవారం కలిదిండిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. యువగళం సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 చోట్ల టీడీపీ కూటమి అభ్య ర్థులు విజయం సాధించారన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస్, నున్న రమాదేవి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు, టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కురేళ్ల ఏడుకొండలు పాల్గొన్నారు.


కైకలూరులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు


ఉత్తమ వీఆర్వో అవార్డు పొందిన గురజ వీఆర్వో కిశోర్‌ను సత్కరిస్తున్న తహసీల్దార్

ఉత్తమ వీఆర్వో కిశోర్‌కు సన్మానం

ముదినేపల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రిపబ్లిక్ డే సందర్భంగా ఏలూరు జిల్లా స్థాయిలో ఉత్తమ వీఆర్వోగా అవార్డు అందుకున్న గురజ వీఆర్వో కాటూరి కిశోర్‌ను మండల అధికారులు, సిబ్బంది సోమవారం సత్కరించారు. తహసీల్దార్ సుభానీ, రీసర్వే డిటి శ్రీనివాస ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏల అసోసియేషన్ నాయకులు ఆయనను సత్కరించారు. వీఆర్వోగా విధులను అంకితభావంతో నిర్వర్తించడమే కాక కిశోర్ ప్రజలు, అధికారుల మన్ననలు పొందడం అభినందనీయమని తహసీల్దార్ సుభానీ తెలిపారు.

విద్యార్థి దశలో చట్టాలపై అవగాహన అవసరం

కైకలూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై విద్యార్థులు అవగాహనతో ఉండాలని ప్యానెల్ అడ్వకేట్ పి.పవన్‌కాంత్ అన్నారు. కైకలూరు పాఠశాలలో లీగల్ సర్వీస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు మాట్లాడుతూ విద్యార్థి దశలో చట్టాలపై అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో న్యాయవాది డి శివప్రసాద్, స్కూల్ హెచ్‌ఎం సిబి థామస్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాధితుడికి ఎమ్మెల్సీ సాయం

కైకలూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ సహాయం అందజేశారు. కైకలూరు మండలం తామరకొల్లు గ్రామానికి చెందిన భత్రాజు నాగేశ్వరరావును సోమవారం కారు ఢీకొనడంతో గాయపడ్డాడు. అదే మార్గంలో వెళుతున్న జయమంగళ వాహనం దిగి తక్షణ సహాయాన్ని అందించారు. ప్రైవేటు వాహనంలో కైకలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అనంరతరం నాగేశ్వరరావును ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


చినకామనపూడిలో రీసర్వే చేపట్టిన రెవెన్యూ అధికారులు

భూముల రీ సర్వే ప్రారంభం

ముదినేపల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): భూముల రీ సర్వేకు మండలంలో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికైన చినకామనపూడి ఏరియాలో క్షేత్రస్థాయిలో పరిశీలన, భూముల నిర్ధారణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. తహసీల్దార్ సుభానీ ఆధ్వర్యంలో రీసర్వే డీటీ యు.శ్రీనివాస ప్రసాద్, మండల సర్వేయర్ రాజశేఖర్ రెడ్డి, గ్రామ సచివాలయాల సర్వేయర్లు, వీఆర్వో బృందాలు రైతు వారీగా భూముల సరిహద్దులను నిర్ధారించే ప్రక్రియ చేపట్టారు. గతంలో సర్వేకు ఉపయోగించిన క్రాస్ స్టాఫ్ స్థానంలో పైలట్ ప్రాజెక్టు రీసర్వేకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొం దించిన రోవర్ పరికరంతో హద్దులను నిర్ణయిస్తున్నామని తహసీ ల్దార్ తెలిపారు. రీసర్వే పారదర్శకంగా రైతుల సమక్షంలోనే సరి హద్దులు నిర్ణయిస్తున్నట్టు తెలిపారు.


త్యాగరాజ స్వామికి నాద స్వర కచేరీతో నీరాజనం

ముగిసిన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

ముదినేపల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): సింగరాయపాలెం బావాజీ మఠంలో నాయీ బ్రాహ్మణ సంఘం, కళాకారుల ఆధ్వర్యం లో మూడు రోజులుగా జరుగుతున్న త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు సోమవారంతో ముగిశాయి. పూజలతోపాటు రంగ నాథాచార్యులు ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి శాంతి కల్యా ణం నిర్వహించారు. వృద్ధ కళాకారులు కలవగుంట మోహనరావు, వేములమడ సత్యనారాయణ, భీమవరపు శ్రీనివాసరావు, పొదిలి రాఘవయ్య, మాచవరపు నాగేశ్వరరావును సత్కరించారు. రాజ మండ్రి ప్రభుత్వ సంగీత పాఠశాల లెక్చరర్ కడివేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన నాదస్వర కచేరీ ఆకట్టుకుంది. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కోట ప్రోలు కృష్ణారావు ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పాకెర్ల వేణు బాబు తదితరులు త్యాగరాజ స్వామి ఊరేగింపులో పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో గాయపడిన బాలుడి మృతి

మరో ముగ్గురి పరిస్థితి విషమమే..

మండవల్లి జనవరి 27(ఆంధ్రజ్యోతి): మండవల్లి మండలం భైరవపట్నంలో ఈ నెల 24 రాత్రి పిట్టలోళ్ల గుడిసెలు దగ్ధమైన సంఘటనలో గాయపడిన వారిలో మూడేళ్ల బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. అగ్ని ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలు కావడంతో గుంటూరు జీజీహెచ్ చికిత్స పొందుతు న్నారు. వారిలో మూడేళ్ళ చిన్నారి విక్కీ రెండు రోజులుగా మృత్యువుతో పోరాడి ఆదివారం మృతి చెందాడు. తీవ్రగాయాలైన షారుఖాన్, అను, వంశీ పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చిన్నారి మృతితో భైరవపట్నంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

మామిడిలో సస్య రక్షణ అవసరం

ఉద్యానశాఖ అధికారి సూచనలు

చాట్రాయి, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మండలంలో మామిడిపూత ఆశాజనకంగా ఉన్నందున నాణ్యమైన అధిక దిగుబడులు సాధించటానికి రైతులు అవసరమైన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల ఉద్యాన శాఖ అధికారి ఆర్.హేమ సూచించారు. పూత అధికంగా రాలుతున్నట్లయితే 1 మిల్లీ లీటరు నాఫ్తలిన్ ఎసిటిక్ ఆమ్లం 20 పీపీఎం, లేదా ప్లానోఫిక్స్ 1 మిల్లీ లీటరు 4.5 లీటర్లు నీటిలో కలిపి బఠాణీ సైజు,నిమ్మకాయ సైజు పిందె లపై పిచికారీ చేయాలన్నారు. తేనె మంచు పురుగు నివారణకు వేపనూనె 1500 పీపీఎం 3 మిల్లీ లీటరు, లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మిల్లీ లీటరు 20 ఈసీ 2.5 మిల్లీలీటరు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. తామర పురుగు ఉధృతి అధికంగా ఉంటే స్పైనోసాడ్ 0.25 మిల్లీ లీటరు, లేదా దాయోమిథాక్సామ్ 0.05 శాతం(01) 0.5 గ్రాములు, లేదా ఫిప్రోనిల్ గోల్డ్ 2.0 మిల్లీ లీటరు మందు లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలన్నారు. బూడిత తెగులు రాత్రి చలి, పగలు వేడి వాతావరణం ఉన్నప్పుడు ఆశిస్తుం దని దీని నివారణకు హెక్సాకోనోజోల్ లేదా ప్రొపికోనోజోల్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలని సూచించారు.



పాఠశాలకు దాతల సహకారం

ముసునూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపవరం జడ్పీ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యం కోసం దాతల సహకారం అభినందనీయమని హెచ్‌ఎం నాగేంద్రరావు, ఎస్ఎంసీ చైర్మన్ కొయ్యూరి రాములు అన్నారు. నీలపాల వెంకటేశ్వరావు, లక్ష్మి దంపతులు రూ.25 వేలు విలువగల కంప్యూటర్‌ను పాఠశాలకు అందజేశారు. రిటైర్డ్ హెచ్‌ఎం వసంతరావు రూ.10 వేలు విలువచేసే కుర్చీలను అందజేశారు. దాత లను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. విశ్రాంత హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు కంచర్ల రాంబాబు, నీలపాల రాట్నాలరావు, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

చాట్రాయి, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మం డలంలోని కోటపాడులో బజ్జూరి సుబ్బలక్ష్మి (34)పురుగు మందు తాగి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. కోటపాడు గ్రామానికి చెందిన బజ్జూరి శివకు, ఇదే మండలం బూరుగ్గూడెంకు చెందిన సుబ్బల క్ష్మికి 16 ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. 22వతేదీ ఏదో విషయమై భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపం చెందిన సుబ్బ లక్ష్మి అదే రోజు రాత్రి పురుగు మందు తాగింది. ఆమెను చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయ వాడ జీజీహెచ్ పంపగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది, ఎస్సై రామ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలను భయపెడుతున్న బాబా అరెస్టు

నూజివీడు టౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న ఓ స్వామిజీని నూజివీడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలోని చాట్రాయి మండలం ఆరుగొలనుపేట, నూజివీడు మండలం పోతురెడ్డిపల్లి గ్రామాల్లో రెండు కుటుంబాలను బ్లాక్‌మెయిల్ చేసి రూ.61 వేలతో పరారైన దొంగస్వామిపై ఫిర్యాదు రావడంతో విచారణ చేసిన పోలీసులు దొంగబాబా తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా అశ్వారావుపేట ప్రాంతానికి చెందిన తూరపాటి బాలయ్యను అరెస్ట్ చేశారు. నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో మీకోసం

నూజివీడు టౌన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ లేఅవుట్ల లో ఇళ్ల స్థలాలను ఆక్రమించి, ఫిష్ ఆంధ్రా పేరుతో అక్రమ నిర్మాణం చేపట్టి వ్యాపారం చేస్తున్నారని నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్‌కు తుక్కులూరు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించగా రైతు భరోసా కేంద్రంలో ప్రైవేట్ డైరీ అమూల్ పాలసేకరణ కేంద్రం నిర్వహణ, ఫిష్ ఆంధ్రా వ్యాపారాల నిర్వహణపై తుక్కులూరు గ్రామ స్తుడు సురేష్ బాబు ఫిర్యాదు చేశారు. మొత్తం 34 అర్జీలు అందినట్టు సబ్ కలెక్టర్ తెలిపారు.

6.55 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

నూజివీడు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు. నూజివీడులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో 16మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.6.55 లక్షల చెక్కులను అందజేశారు. నూజివీడు మండ లంలో 8 మందికి రూ.4 లక్షలు, చాట్రాయిలో ఆరుగురికి 2.16, ఆగిరిపల్లిలో ఇద్దరికి రూ.57 వేలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు.నూజివీడు టీడీపీ మండలాధ్యక్షుడు ముసునూరు రాజా, ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ కార్యదర్శి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు గొల్లు దుర్గాదేవి, నాగమణి, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ముసునూరు/ఆగిరిపల్లి/చాట్రాయి, జనవరి 27(ఆంధ్రజ్యోతి): పాడి రైతుల సంక్షేమానికి ప్రభు త్వం అనేక సబ్సిడీ పథకాలను అమలు చేస్తోందని టీడీపీ గ్రామ అధ్యక్షులు మేదరమెట్ల సురేంద్ర, పొట్లూరి మహేంద్రవర్మలు అన్నారు. సోమవారం వలసపల్లి, కొర్లకుంట గ్రామాల్లో జరిగిన పశు వైద్య శిబిరాల్లో పశు వైద్యాధికారి ఎం.వెంకట చైతన్య పశువులకు, జీవాలకు వైద్యపరీక్షలు నిర్వ హించారు. అనంతరం 652 గేదెలకు గర్భకోశ వ్యాధి నివారణ మందులు, 540 మేకలు, 682 గొర్రెలు, 48 దూడలకు నట్టల వ్యాధి నివారణ మందులను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు చలసాని దామోదరరావు, నక్కనబోయిన సత్యనారయణ, ఉప సర్పంచ్ దారగాని సుబ్బారావు, కూటమి నాయకులు పి.రామకృష్ణ, శివనాగేంద్ర పాల్గొ న్నారు. సగ్గూరులో సర్పంచ్ దిలీప్ కుమార్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిజీ పుసులూరి నాగమణి, నీటి సంఘం అధ్యక్షులు పుసులూరి బాపయ్య ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. నూజివీడు అసిస్టెంట్ డైరెక్టర్ రమణారావు


చీపురుగూడెంలో ఉచిత పశువైద్య శిబిరం

పశు వైద్య శిబిరాల్లో వైద్యాధికారులు

ఆగిరిపల్లి పశువైద్య అధికారి హనుమంతురావు రైతులకు అవగాహన కల్పించారు. చాట్రాయి మండలం చీపురుగూడెంలో సోమవారం నిర్వ హించిన ఉచిత పశు వైద్య శిబిరంలో 25 పశు వులకు చూడి నిర్ధారణ పరీక్షలు చేసినట్టు పశు వైద్యాధికారి డాక్టర్ శివ నాగేంద్రబాబు తెలి పారు. 480 పశువులు, 1250 మేకలు గొర్రెలు, 85 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసి వ్యాక్సినేషన్ చేశామన్నారు. నియోజకవర్గ తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి మందలపు జగదీష్, రైతులు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెరువుల పరిశీలనలో ప్రపంచ బ్యాంక్ బృందం

నూజివీడు టౌన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : నూజివీడు మం డలం అన్నవరం గ్రామంలోని చెరువులను ప్రపంచబ్యాంక్ అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు నోరాకోలస్, ఆమోదు టీడైన్ దటులు గ్రామంలోని కొన్నంగుంట చెరువును పరిశీలించి, చెరువు పరి ధిలోని రైతులు పండిస్తున్న పంటలను నీటినిల్వల శాతాన్ని పరిశీలించారు. చెరువును అభివృద్ధి చేసేందుకు ఏపీ ఐఐఏటీపీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచబ్యాంకు నిధు లతో అభివృద్ధి చేయగా, అభివృద్ధి పనుల వల్ల ఉప యోగాలు ఎలా ఉన్నాయనే అంశాలను ఈ సందర్భంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో చర్చ, సేంద్రియ వ్యవ సాయం, భూమిలో పోషకాలు పెంపొందించే విధానాలను నిర్వహించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.చంద్రశేఖర్, ఎం.రేవతి, గ్రౌండ్ వాటర్ జేడీ శాస్త్రి, హార్టీకల్చర్ సుబ్బారావు పాల్గొన్నారు.